జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో రాఘవయ్య పార్క్ వద్ద గల మన ఆఫీస్ లో స్నేహా గ్రూప్ సభులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు 40 మంది వరకు అవకాశం కల్పించబడును.

వివరాలకు సంప్రదించండి

9000621111, 9440137451

76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 279 విశాఖపట్నం | శుక్రవారం 24 జూన్ 2022 | 8 పేజీలు | వెల : 5.00



# పెట్రో ధరలకు.. కళ్లెమెప్పుడు..?

రయ్‌మంటూ బైక్ మీద వెళుతూ హఠాత్తుగా పెట్రోల్ అంతగా లేదని గుర్తొచ్చి ఒక కుర్రాడు పెట్రోల్ బంక్ వెళ్లాడు. స్టయిల్‌గా లీటర్ అనగానే బంక్ వాడు రవ్వంత ఎక్కువే కొట్టి చిల్లర లేకుండా పెద్ద మొత్తమే తీసుకున్నాడు. కుర్రాడు ఆశ్చర్యపోయాడు. ఇదే దృశ్యం ఈ రోజుల్లో అన్ని ప్రాంతాల్లో చూస్తున్నాం. అసలు ఇలా పెట్రోల్ రేటు ఎందుకు పెరుగుతోంది? నిజానికి రష్యా ఫిబ్రవరి 24న ఉక్రెయిన్ మీద దాడి చేయడానికి ముందు నుంచే పెట్రోల్ ధరలు ఆకాశా న్నంటాయి. కానీ మార్చి మధ్య నుంచి ముడి చమురు ధర పెరగడంతో పెట్రోల్ ధరలు పెరుగుతూ వచ్చా యి. పెరిగిపోయిన ప్రపంచ డిమాండ్‌ను తీర్చడానికి ముడి చమురును గ్యాసోలిన్, డీజిల్‌గా శుద్ధి చేయడానికి తగిన సామర్థ్యం లేకపోవడమే దీనంతటికీ కారణం. అంతర్జాతీయ ఎనర్జీ ఏజెన్సీ (ఐఇఏ) ప్రకారం, ప్రపంచ రిఫైనరీలు రోజూ వంద మిలియన్ బ్యారల్స్ చమురు ఉత్పత్తి చేస్తాయి. కానీ అందులో సుమారు 20 శాతం ఉపయోగపడటం లేదని తెలిసింది. ఇందులోనూ అధిక భాగం లాటిన్ అమెరికా, ఇతర ప్రాంతాల్లోనే వినియోగంలో లేదు. అందుక్కారణం అక్కడ పెట్టుబడుల లోపం కారణంగా చెప్పుకోవచ్చు. ఫలితంగా అంచనా సామర్థ్యంలో రోజుకు సుమారు 82-83 మిలియన్ బ్యారెల్ ఉత్పత్తి విక్రయానికి నోచుకోక మిగిలిపోతోంది. 2020 ఆరంభం నుంచి రోజూవారి రిఫైనింగ్ సామర్థ్యంలో 3.3 మిలియన్ బ్యారెల్స్ చమురును ప్రపంచ దేశాలు నష్టపోతున్నాయని రిఫైనింగ్ ఇండస్ట్రీ అంచనా. ఈ నష్టంలో సుమారు మూడవ వంతు యు. ఎస్ లో సంభవించింది. మిగతా నష్టం రష్యా, చైనా, యూరప్‌లో సంభవించింది. కాగా కోవిడ్-19 ప్రభావం తొలినాళ్లలో లాక్‌డౌన్, పనులు నిలిచిపోవడం మొదలయిన కారణాల వల్ల చమురు డిమాండ్ బాగా పడిపోయింది. అంతకుముందు మూడు దశాబ్దాల్లో అంతగా రిఫైనింగ్ సామర్థ్యం పడిపోలేదు. రిఫైనింగ్ సామర్థ్యం పుంజుకునే అవకాశం వుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రపంచవ్యాప్తంగా చమురు శుద్ధి సామర్థ్యం విస్తరణ 2022లో రోజుకు ఒక మిలియన్ బిపిడి విస్తరణకు నిర్ధారించబడింది. (మిగతా 2లో..)

## కంపెనీలకు పూర్తి సహకారం అందిస్తాం: జగన్

తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి: రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని, మూడు ప్రాజెక్టులను ప్రారంభించామని సీఎం వైఎస్ జగన్ అన్నారు. టీసీఎల్ ద్వారా 2వేల మందికి, ఫాక్స్ లింగ్ ద్వారా 2 వేల మందికి, సన్నీ ఆప్కోటెక్ ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ద్వారా దాదాపు 20 వేల మందికి ఉపాధి లభించనుందన్నారు. కంపెనీలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పూర్తి సహకారం అందిస్తామని సీఎం జగన్ అన్నారు.



**సన్నీ ఆప్కోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించిన సీఎం జగన్**

సన్నీ ఆప్కోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మొబైల్ ఫోన్ కెమెరా లెన్స్.. సన్నీ ఆప్కోటెక్ తయారు చేస్తోంది. వివిధ రకాల మొబైల్ కంపెనీలకు కెమెరాలను ఆ సంస్థ సరఫరా చేయనుంది. రూ.254 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయగా, 3వేల మందికి ఉద్యోగ అవకాశం కలగనుంది.

**2023 సెప్టెంబర్ కల్లా అందుబాటులోకి..**

శంకుస్థాపన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. అపాచీ పరిశ్రమ ఏర్పాటుతో 10వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ప్రపంచంలో అత్యుత్తమ కంపెనీ ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. 2023 సెప్టెంబర్ కల్లా పరిశ్రమ అందుబాటులో వస్తుంది. 80 శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు రానున్నాయి' అని తెలిపారు.

**అపాచీ పరిశ్రమకు సీఎం జగన్ శంకుస్థాపన**

అపాచీ పరిశ్రమలో ఆడిడాస్ షూలు, లెదర్ జాకెట్స్, బెల్టులు వంటి ఉత్పత్తులు. మొదటి దశలో రూ. 350 కోట్లు, వచ్చే ఐదేళ్లలో మరో 350 కోట్ల పెట్టుబడి. అపాచీ పరిశ్రమ ద్వారా మొత్తం 15 వేల మందికి ఉపాధి.

**వకుళామాత ఆలయాన్ని ప్రారంభించిన సీఎం జగన్**

వకుళామాత ఆలయాన్ని ప్రారంభించిన సీఎం జగన్. అమ్మవారిని తొలి దర్శనం చేసుకున్నారు సీఎం జగన్

## ఆత్మకూరులో ప్రశాంతంగా పోలింగ్..



ఆత్మకూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా ఆత్మకూరు అసెంబ్లీకి మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 21న ఆకస్మిక మృతితో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. ఉదయం నుంచి ఆత్మకూరు అసెంబ్లీ ఉప ఎన్నికకు పోలింగ్ కొనసాగింది. అక్కడ నిర్వహిస్తున్న పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చెదురుమదురు సంఘటనలు మినహా ఎలాంటి ఘటనలు చోటుచేసుకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇవాళ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల వరకు 55 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ 44.14 శాతం నమోదు కాగా మరో రెండు గంటల్లో మరో 11 శాతం పోలింగ్ పెరిగింది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. అధికార వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి మర్రిపాడు మండలం బ్రాహ్మణ పల్లెలో తన తల్లి మణిమంజరి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా వచ్చి ఓటు హక్కు వినియోగించు కుంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ పే స్కేల్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి ప్రజా రవాణా విభాగం (ఆర్టీసీ) ఉద్యోగులు 52 వేల మంది జీవితాల్లో నూతన అధ్యాయమిది. జూలై 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ పే స్కేల్ ప్రకారం జీతాలు అందుకోనున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని 2020 జనవరి 1న ప్రభుత్వంలో విలీనం చేస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. అప్పటి నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తోంది. ఇప్పటివరకు కార్పొరేషన్ పే స్కేల్ ప్రకారం జీతాలు చెల్లించింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ ఉద్యోగులకు కేడర్ నిర్ధారణను ప్రభుత్వం ఇటీవల పూర్తిచేసింది. ఆమేరకు నూతన పే స్కేల్‌ను కూడా ప్రకటించింది. జూలై 1 నుంచి కొత్త జీతాలు చెల్లిస్తామని తెలిపింది. (మిగతా 2లో..)

## మండలానికి 2 జూనియర్ కాలేజీలు

**ఒకటి కో ఎడ్యుకేషన్.. రెండోది ప్రత్యేకంగా బాలికల కోసమే: మంత్రి బొత్స**

**ప్రభుత్వ ఆధ్వర్యంలో మొత్తం 1,358 కాలేజీలు**

**అందుబాటులో 474.. ఈ ఏడాదే మిగతా 884 ప్రారంభం**



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి మండలంలో రెండు చొప్పున ప్రభుత్వ జూనియర్ కాలేజీలను అందుబాటులోకి తెస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో 679 మండలాలు ఉండగా 1,358 ఇంటర్ కాలేజీలు (మిగతా 2లో..)

# జీశాట్-24 విజయవంతం..

**ఫ్రెంచ్ గయానా నుంచి ప్రయోగం..**

కౌరు, ఫ్రెంచ్ : ప్రజాపాలన ప్రతినిధి: దేశీయ డీటీహెచ్ అవసరాల కోసం ఇస్రో ప్రత్యేకంగా రూపొందించిన జీశాట్-24 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఫ్రెంచ్ కంపెనీ 'ఏరియన్‌స్పేస్ కౌరులోని ఫ్రెంచ్ గయానా అంతరిక్ష కేంద్రం నుంచి జీశాట్-24ని నింగిలోకి పంపింది. ఏరియన్-5 రాకెట్ ద్వారా శాటిలైట్‌ను భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టింది. తమ వాహకనౌక ద్వారా రెండవ ప్యాసింజర్ అయిన జీశాట్-24 విజయంతంగా వేరు చేయబడిందని, ఈ మేరకు సిగ్నల్స్ కూడా అందాయని ఏరియన్‌స్పేస్ ట్విటర్ వేదికగా ప్రకటన చేసింది. తమపై నమ్మకం ఉంచిన ఎన్‌ఎస్ఐఎల్-ఇండియాకు ధన్యవాదాలు



తెలిపింది. ఈ ప్రయోగంలో భాగంగా ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎంఈఏఎస్ఏటీ-3డీ, ఒక మల్టీ-మిషన్ కమ్యూనికేషన్స్ శాటిలైట్‌లను కూడా ప్రయోగించినట్టు పేర్కొంది. ఫ్రెంచ్ కాలమానం ప్రకారం సాయంత్రం 6:50 గంటల సమయంలో లాంచింగ్ జరిగింది. గయానా స్పేస్ సెంటర్ నుంచి ఇది 113వ ప్రయోగం.

జీశాట్-24 ప్రత్యేకతలు.. ఉపయోగాలు..

జీశాట్-24 అనేది ఒక కమ్యూనికేషన్స్ శాటిలైట్. ఉపగ్రహం బరువు 4180 కేజీలు. దీని ద్వారా దేశవ్యాప్తంగా డీటీహెచ్ అప్లికేషన్ అవసరాలను తీర్చవచ్చు. ఏసియా-పసిఫిక్ ప్రాంతంలో బ్రాడ్ బ్యాండ్ కవరేజీని విస్తృత పరచవచ్చు. హై-క్వాలిటీతో టెలివిజన్, టెలికమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండింగ్ సర్వీసులు అందించవచ్చు. భారతీయ డీటీహెచ్ కస్టమర్ల అవసరాలను దీనిద్వారా తీర్చవచ్చు. ఇస్రో వాణిజ్య విభాగం ఎన్ఎస్ఐఎల్ కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. డిమాండ్-డ్రైవ్ తరహాలో ఇస్రో సిద్ధం చేసిన తొలి ఉపగ్రహం ఇదే. జీశాట్-24 శాటిలైట్‌కి అవసరమైన నిధులను ఎన్ఎస్ఐఎల్ సమకూర్చింది. దీంతో ఈ ఉపగ్రహాన్ని (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP: 88869 11944

TS: 76600 27678, 88860 90484

# మండలానికి 2 జూనియర్ కాలేజీలు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం 474 జూనియర్ కాలేజీలున్నాయని, మిగతా 884 కళాశాలల్లో కూడా తరగతులు ఈ ఏడాదే కొత్త విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని బొత్స వెల్లడించారు. టెన్త్ పాసైన విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు వీలుగా ఆయా మండలాల్లో రెండేసి హైస్కూళ్లలో ఇంటర్ తరగతులు (10 ం 2) ప్రారంభిస్తారు. వీటిలో ఒకటి కో ఎడ్యుకేషన్ కాలేజీ కాగా రెండోది ప్రత్యేకంగా బాలికల కోసమే నిర్వహించనున్నారు. బుధవారం విజ యవాడలో ఇంటర్ ఫలితాల విడుదల సందర్భంగా మంత్రి బొత్స మీడియాతో మాట్లాడారు.

**ప్రైవేట్ కాలేజీల కంటే మిన్నగా..**

జూనియర్ కాలేజీలలో కొన్నిటిని బాలికల కళాశాలలుగా మార్పు చేస్తున్నందున 25 చోట్ల సమస్యలు తలెత్తుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి అవసరమైన మార్పులు చేస్తామని బొత్స వెల్లడించారు. ప్రైవేట్ కాలేజీల కంటే మిన్నగా మంచి సదుపాయాలతో పాటు ఉత్తమ బోధన అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ కాలేజీల్లో చేర్చి అధిక ఫీజుల భారంతో ఒత్తిడికి గురి కాకుండా ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్చాలని సూచించారు. విద్యారంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్ విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని బొత్స పేర్కొన్నారు. మనబడి నాడు%--%నేడు, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన తదితర కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్, ప్రీ హైస్కూల్, హై స్కూల్, హైస్కూల్ ప్లస్ లాంటి కొత్త విధానంతో పాఠశాల విద్యను పరిపుష్టం చేసే చర్యలు తీసుకున్నారని చెప్పారు. ప్రపంచంలో అందరికన్నా మిన్నగా మన విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించాలనేది సీఎం ఆకాంక్ష అన్నారు.

**బైజూస్‌పై బాబు ఆరోపణలు అర్థరహితం**

మన విద్యార్థులను అత్యుత్తమ రీతిలో తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ తపిస్తుంటే విపక్ష నేత చంద్రబాబు మాత్రం ఓర్వలేనితనంతో అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి బొత్స మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ విధానం, ఫౌండేషన్ నుంచి ప్లస్ 2 వరకు విద్యార్థులకు ఉత్తమ బోధన అందేలా సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ప్రముఖ విద్యాసంస్థ 'బైజూస్' ద్వారా ఉత్తమ కంటెంట్ అందించేందుకు ఒప్పందం చేసుకుంటే అది జగన్ జ్యూస్ అని చంద్రబాబు మాట్లాడడం దారుణమన్నారు. బైజూస్ అంటే హెరిటేజ్ జ్యూస్ కాదన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో 4వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రత్యేక యాప్ ద్వారా బైజూస్ కంటెంట్ ఉచితంగా అందుతుందన్నారు.

8వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల ద్వారా బైజూస్ కంటెంట్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏటా 8వ తరగతిలోకి వచ్చే దాదాపు 4.5 లక్షల మందికి ల్యాప్‌టాప్‌లు అందిస్తామని చెప్పారు. డిజిటల్ తరగతుల కోసం టీవీలు, స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. 35 లక్షల మంది పిల్లలకు మేలు చేకూరుతుందన్నారు. బైజూస్‌తో రూ.500 కోట్లతో ఒప్పందం చేసుకున్నామనడం సరికాదన్నారు. విధాన నిర్ణయాల్లో రాజీ లేదు. విద్యార్థులు, ప్రజల మేలు కోసం ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాల అమలులో సమస్యలు ఎదురైతే పరిష్కరించుకుని ముందుకు వెళ్తామే కానీ వెనక్కు వెళ్లే ప్రసక్తే లేదని మంత్రి బొత్స స్పష్టం చేశారు. జీవో 117 అమలుపై ఉపాధ్యాయ సంఘాలు, టీచర్ ఎమ్మెల్సీలతో చర్చించామని, వారు సూచించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంగ్లీషు మీడియం, ఫౌండేషన్ స్కూళ్ల విధానం వద్దంటే కుదరదని స్పష్టం చేశారు.

## జీశాట్-24 విజయవంతం..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ఎస్ఐఎల్ ఆపరేటింగ్ చేయనుంది. కాగా శాటిలైట్ టీవీ కంపెనీ 'టాటా ప్లే'ని ఎన్ఎస్ఐఎల్ లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. ఒకే స్పెక్ట్రంతో ఎక్కువ డీటీహెచ్ చానల్స్.. ఎన్ఎస్ఐఎల్ తెలిపిన వివరాల ప్రకారం.. జీశాట్-24 కార్యకలాపలు మొదలైతే ఒకే స్పెక్ట్రంలో మరిన్ని డీటీహెచ్ చానల్స్‌ను కస్టమర్లకు అందించవచ్చు. అడిషనల్ రెయిన్ ఫేడ్ మార్జిన్‌తో హెచ్‌డీ చానల్స్ వ్యవస్థను మరింత బలోపేతమవుతుందని వివరించింది. ఉపగ్రహ - ఆధారిత ఇంటరాక్టివ్ ఎడ్యుకేషన్ సర్వీసుల ద్వారా క్లాస్ రూం కనెక్టివిటీ మరింత మెరుగవుతుందని వెల్లడించింది. ఈ శాటిలైట్‌లో టెలికమ్యూనికేషన్స్, పురోగతి సాధిస్తున్న డిజిటల్ సినిమా, హైస్పీడ్ లింక్స్, బల్క్ డేటా ట్రాన్స్ఫర్‌కు సంబంధించిన అప్లికేషన్లు కూడా మెరుగుపడాయని వివరించింది.

## 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ పే స్కేల్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించిన కేడర్‌కు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు, ఇతర భత్యాలను ఉన్నతాధికారులు నిర్ణయించారు. జీతాల చెల్లింపు విధానంపై జిల్లాలు, డిపోలవారీగా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. పే స్లిప్‌ల తయారీ, ఇతర లాంఛనాలను పూర్తి చేశారు. తాజా పీఆర్సీ మేరకు ఏడాది కాలానికి ఫిట్‌మెంట్‌ను నిర్ణయించి అమలు చేయనున్నారు. దాంతో ఆర్టీసీ ఉద్యోగులకు గరిష్టంగా ప్రయోజనం చేకూరుతుంది. ప్రధానంగా అత్యధిక సంఖ్యలో ఉన్న డ్రైవర్లు, కండక్టర్లు, సాధారణ, కిందిస్థాయి సిబ్బందికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి. కార్పొరేషన్ జీతాలకంటే ప్రభుత్వ ఉద్యోగులుగా చెల్లించే జీతాలు ఎక్కువని అధికారవర్గాలు తెలిపాయి. ఏడీసీలుగా పదోన్నతి పొందిన డ్రైవర్లు, కండక్టర్లకు కలిగే అదనపు ప్రయోజనాలపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖను సంప్రదించి తదనుగుణంగా చర్యలు తీసుకున్నారు. దాంతో వారికి కూడా అదనపు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. మరోవైపు రాష్ట్ర ప్రధాన కేంద్రంలో.. అంటే విజయవాడలో పనిచేసే ఉద్యోగులందరికీ అదనపు హెచ్ఆర్ఏ చెల్లిస్తారు. ఇప్పటివరకు హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చిన దాదాపు 200 మంది ఉద్యోగులకే అదనపు హెచ్ఆర్ఏ చెల్లిస్తున్నారు. కానీ ప్రభుత్వ ఉద్యోగులుగా మారడంతో విజయవాడలో పనిచేసే అందరికీ చెల్లిస్తారు. దీనివల్ల దాదాపు 500మందికి మరింత ప్రయోజనం కలగనుంది. ప్రభుత్వ పే స్కేల్‌తో ఆర్టీసీ ఉద్యోగులకు భవిష్యత్‌లో మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని ఉద్యోగవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## పెట్రో ధరలకు..కళ్లెమెప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)


అలాగే 2023 లో 1.6 మిలియన్ బిపిడిలు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రోజుకు 78 మిలియన్ బ్యారెల్స్ ప్రాసెస్ జరిగింది. ఇదే కోవిడ్-19కి ముందు సుమారు 82.1 మిలియన్ బిపిడిలు ప్రాసెస్ జరిగింది. చైనా రిఫైనర్‌లు ఆన్‌లైన్‌కు తిరిగి రావడంతో వేసవిలో రిఫైనింగ్ 81.9 మిలియన్ బిపిడి కి పుంజుకుం టుందని ఐఇఏ అంచనా. అయితే యు.ఎస్, చైనా, యూరప్ అన్నీ కోవిడ్-19కి ముందుకంటే తక్కువ స్థాయిలో చమురు శుద్ధి సామర్థ్యం తక్కువ స్థాయిలో చేపడుతున్నాయి. యు.ఎస్. రిఫైనరీలు అనేక కార ణాల వల్ల 2019 నుంచి సుమారు ఒక మిలియన్ బిపిడి తగ్గించింది. రష్యా చమురు శుద్ధి సామర్యం మే నెల నుంచి సుమారు 30 శాతం నిరుపయోగంగా వుంది. పైగా రష్యా చమురును అనేక పశ్చిమ దేశాలు నిరాకరించాయి. ధర పెరగడానికి కారకాల విషయానికివస్తే, ప్రపంచ వ్యాప్తంగా వున్న డిమాండ్ పెరగడంతో సముద్ర మార్గంలో ఓడల్లో చమురు ఉత్పత్తులను తీసికెళ్లడానికి అయ్యే ఖర్చు పెరిగిపోయిది. యూరప్‌లో నేచు రల్ గ్యాస్ ధరలు ఆకాశాన్నంటడం చమురు శుద్ధి కర్మాగారాలకు ఆటంకంగా మారింది. కాగా కొన్ని చము రు శుద్ధి కర్మాగారాలు మధ్యంతర చమురుగా వాక్యూమ్ గ్యాస్ ఆయిల్ మీద ఎక్కువగా ఆధారపడ్డాయి. రష్యా గ్యాస్ ఆయిల్ నష్టాలతో కొన్న గ్యాస్ ఆయిల్ ఉత్పత్తి యనిట్లు నిలిచిపోయాయి. ఈ పరిస్థితులు కొందరికి ఎంతో ఉపయోగకరంగా మారాయి. ముఖ్యంగా యు.ఎస్. రిఫైనరీలు వంటి విదేశా లకు అత్యధిక చమురును ఎగుమతి చేసే రిఫైనరీలే ఎక్కువగా లబ్ధి పొందాయి. ప్రపంచ వ్యాప్తంగా చమురు తరుగుదల చమురు శుద్ధి పరిమితులను చారిత్రాత్మకంగా అత్యధిక స్థాయికి చేర్చడం గమనార్హం.

## పార్టీకి శ్యాంప్రసాద్ చేసిన సేవలు చిరస్మరణీయం: బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణారావు



చీరాల, జూన్ 23, ప్రజాపాలన : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరుగా, శ్యాంప్రసాద్ ముఖర్జీ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణారావు అన్నారు. చీరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, బిజెపి వ్యవస్థాపకులలో ఒకరైన,ప్రముఖ సీనియర్ నేత, స్వర్గీయ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చీరాల పార్టీ ఆఫీసులో, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ, భారతీయ జనతా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షునిగా, కేంద్ర మంత్రిగా, మంత్రిగా, ఎంపీగా, బిజెపి బలోపేతానికి, శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమం లో,భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు తో పాటు, మేడికొండ భరణీరావు, అరవపల్లి కుమార్, శంకర శెట్టి నాగేశ్వరరావు, పామంచి రాంబాబు, కాకుమాను సుబ్బారావు, రత్నం, నాసిన మణి, వేముల వేంకట కుమార్, జుజ్జువరపు సురేష్, కృష్ణచైతన్య తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే ఆమంచి



వేటపాలెం, జూన్ 23, ప్రజాపాలన : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని, చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. వేటపాలెం మండలం, పందిళ్లపల్లి గ్రామంలోని, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ నివాసం వద్ద, నలుగురు లబ్ధిదారులకు, 90 వేల రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గ వైసిపి ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి: వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, జూన్ 23, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలో ఈ నెల 25వ తేదీన జరగనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాన్ని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పిలుపునిచ్చారు. చీరాల మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కార్యాలయంలోనూ,చీరాల రూరల్ వేటపాలెం



మండలాల వారితో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు, వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ప్లీనరీ కార్యక్రమం, ఈనెల 25న జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని, చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జి లు, పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలతో మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన, ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా, చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు హాజరయ్యారు. చీరాల రూరల్ మండలం,వేటపాలెం మండలాల వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులతో, పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సమావేశమై, ఈ నెల 25 న జరగబోయే, చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ప్లీనరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జి కరణం వెంక టేష్ బాబు పిలుపునిచ్చారు. ఆయా సమావేశాలలో వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశం జయప్రదం చేసేందుకు, తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ఆయా సమావేశాలలో, చీరాల నియోజకవర్గ పరిధిలోని వైసిపి ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనవస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట : 23-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) :చిలకలూరిపేట పట్టణం, నన్నపనేని కన్వెక్షన్ నందు నాదెండ్ల గ్రామానికి చెందిన వేములపల్లి బసవయ్య గార్ల మనుమడు, మనవరాలు నూతన వస్త్రాలు ఫంక్షన్ కు విచ్చేసి ఆ చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ గజమాలలతో స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు



కారంపూడి.. జూన్23 ...ప్రజాపాలన... .ప్రతినిధి. .కారంపూడి పట్టణంలోని జల్లయ్య కుటుంబాన్ని వరామర్శించడానికి కారంపూడి మీదగా బొల్లాపల్లి మండలం రాముల పురం గ్రామానికి చెందిన తేదేపా నాయకుడు కంచర్ల, జల్లయ్య ఇటీవల కాలంలో వైసిపి వర్గీయుల దాడిలో మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉండవల్లి నివాసం నుండి గుంటూరు పిడుగురాళ్ల మీదుగా కారంపూడి చేరుకోగా పార్టీ శ్రేణులు కనీవినీ ఎరుగని రీతిలో వేల సంఖ్యలో స్వాగతం పలికారు. కారంపూడి శివారు గ్రామమైన పేటసన్నీగండ్ల రాగానే క్రేన్ సహాయంతో



గజమాలతో నారా లోకేష్ ను సన్మానించారు. తెదేపా పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస రావు, తెదేపా రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధు బాబు, కారంపూడి మండలం పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ మండల మాజీ వైస్ ఎంపీపీ పంగులూరి పుల్లయ్య,పంగులూరి. అంజయ్య, చప్పిడి రాము, గోళ్ళ. సురేష్, తండా మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తంటికొండ వెంకటేశ్వర స్వామి వారి పాలక మండలి ప్రమాణ స్వీకారం



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 23: గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు గురువారం రోజున శ్రీ స్వామివారి సేవ కి బద్దిరెడ్డి రాంబాబు రెడ్డి చైర్మన్. కంచర్ల సూర్య ప్రకాష్ ధర్మకర్త. పాటి సూర్యనారాయణ ధర్మకర్త. పెనికేటి అచ్చి రాజు ధర్మకర్త. సింబోతుల సుభాషిని ధర్మకర్త,పీసా రాజ్యలక్ష్మి .ధర్మకర్త. బత్తుల సూర్యకాంతం ధర్మకర్త పెద్దింటి దత్త శేషాచార్యులు (ఎక్స్ అఫిషియె మెంబర్)ధర్మకర్త మండలి సభ్యుల చే మరియు చైర్మన్ చే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారులు జి. సత్య వరప్రసాద్ చే ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి సుబ్బారావు (బాబు) జడ్పిటిసి శ్రీరంగం రమేష్ కర్రీ సూరా రెడ్డి చింతల అనిల్ ఈవో నాగ సురేష్, కార్యనిర్వాహణాధికారి ఆర్ వి చందన తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల, జూన్ 23, ప్రజాపాలన : చీరాల పట్టణంలో, 28వ వార్డు కౌన్సిలర్ పండ్లూరి శిరీష కుమారుడు పండ్లూరి జగదీష్ వివాహ మహోత్సవం సందర్భంగా, చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ వివాహానికి హాజరై, మంగళసూత్రాన్ని బహూకరించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచితో పాటు,కౌన్సిలర్ సల్లూరి సత్యానందం,గాజుల శ్రీహరి,ఏఎంసి డైరెక్టర్ కనపర్తి బజ్జి బాబు,చుక్కా బుజ్జి,కోటి దాసు,కోండ్రు కిరణ్, పాపాబత్తుల థామస్,టివి 8 సాయి,చదలవాడ మాధవ రావు,తేళ్ళ కోటేశ్వరరావు,సయ్యద్ షబ్బీర్,చెంబేటి చంద్ర,చెంబేటి హరి,మారుబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ చిర్ల



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) :ఆలమూరు మండలం చెముడు లంక గ్రామంలో పవిత్ర తీరాన వెలసిన శ్రీ ధనలక్ష్మి అమ్మవారి ఆలయం , రుక్మిణి సమేత శ్రీ క్రిష్ణ ఆలయం మరియు చంటి బిడ్డ తల్లి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలకు మొదటి నుండి అన్ని విధాలుగా సహకరిస్తూన్న కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి తమ్మన శ్రీనివాసు కాలువ నదీ తీరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్ది మన శాసన సభ్యులు నిధుల నుండి కొంత నగదు కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి చేతులమీదుగా శ్రీ ధనలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ కమిటీ సభ్యులు దొండపాటి శ్రీనివాస్ , రుక్మిణీ సమేత శ్రీ కృష్ణ ఆలయ కమిటీ ముఖ్య సభ్యులు జై శ్రీమన్నారాయణ మహిళా భక్తులు శ్రీ చంటి బిడ్డల తల్లి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన కమిటీ సభ్యులు పాలూరి చిరంజీవి అన్నం దేవుల కృష్ణ తమ్మన వెంకటేశ్వరరావు లకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపేట శాసనసభ్యులుచిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ చెముడులంక కాలువ నది తీరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తమ్మన శ్రీనివాస్ తన శక్తివంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి చేస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు అతన్ని అనుసరించి వెళు తూ ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన ని ర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు





చందర్లపాడు జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండ ల పరిధిలోని లక్ష్మీపురం ఎం పి యు పి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం నాడు నేడు ఫేస్ టు లో భాగంగా 53 లక్షలరూపాయలుప్రభుత్వం మంజూరు చేసింది. ఈ తరగతి గదుల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు ఈ కా ర్యక్రమమునకు ముఖ్య అతిథులుగాశాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు హాజరై శం కుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠ శాలల రూపురేఖలు మార్చి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని , పేద –మధ్య తరగతి విద్యార్థులకు ఉ చితంగా నాణ్యమైన , ఉన్నత ప్రమాణాలతో కూడి న విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై యస్ జగన్ పని చేస్తున్నారని తెలిపారు , విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మ ఒడి పథకం అందజేయడంతో పాటు జగనన్న విద్యా కానుక– జగనన్న గోరుముద్ద లాంటి పథకాలను కూడా అమలు చేస్తున్నారన్నారు.ఈ పాఠశాల ఇంత అభివృద్ధి పథంలోకి రావటానికి ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఆదూరి ఇందిరా అని ఆయన ఈ సందర్భంగా అన్నారు గతంలో ఈ పాఠశాల ఇంత అభివృద్ధి పదంలో లేదని మొదటి దఫా నాడు–నేడు వచ్చిన కొద్దిపాటి నిధులతో పూర్తి గాపాఠశాల రూపు రేఖలు ప్రధానోపాధ్యాయురాలు మార్చారని ఆయన తెలిపారు. ఆమెను శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,ఎం పీటీసీ ,పాఠశాల ఉపాధ్యాయులు ,వైయస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆర్ ఆర్ రాంబాబుకి ఘనంగా వీడ్కోలు పలికిన జర్నలిస్టులు





నందిగామ జూన్ 23 ప్రజాపాలన ప్రతి నిధి: సుదీర్ఘ కాలంగా నందిగామ సబ్ రిజిస్టర్ గా పనిచేసిన ఆర్ రాంబాబు సాధారణ బదిలీలలో భాగంగా నంది గా మ నుండి అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడి వ రం సబ్ రిజిస్ట్రార్ గా బదిలీ అవుతున్న సంద ర్భంగా జర్న లిస్టులు ఆయనకు కు వీడ్కోలు పలికారు సుదీర్ఘకా లం పనిచేసిన రాంబాబు వివాద రహితుడు ప్రజలకి జవాబుదారీగా ఉంటారు అనడానికి అతిశయోక్తి లే దు ఎలాంటి వారికైనా ఏ సందర్భంలో అయినా సహా యం చేయడానికి వెనుకాడని గొప్ప మనసు కలిగిన టువంటి వ్యక్తి అవినీతి తావు లేకుండా సుదీర్ఘ కాలం పని చేసి అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా రాం బాబుని చెప్పవచ్చు. సాధారణంగా విలేకరులు ఒకరు ఇద్దరు మాత్రమే ఇలాంటి కార్యక్రమాలకు వస్తూ ఉం టారు కానీ ఈయనకి దాదాపుగా ఉన్న విలేఖరులు అందరూ ఆయనకు వీడ్కోలు పలకడం ఆయనలోని మంచితనమే కారణమని చెప్పవచ్చు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రజా పాలన ప్రతినిధి అందుగుల ర త్నరాజు శాలు వాతో ఆయన్ను ఘనంగా సన్మా నిం చారు మరియు కన్నెగంటి సజ్జన్ రావు, ఘంటా విజ య్ కుమార్, అచ్చి శేషు నారాయణ కిరణ్ తదిత రులు ఆయన సన్మానించారు. అనంతరం సబ్ రిజి స్ట్రార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన విద్యాధరణికి స్వాగతం పలికి పలికారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమం కరదీపికను ఆవిష్కరించిన అంబటి



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: కొండమోడు గ్రామం పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమం కరదీపిక గురువారం జలవనరుల శాఖ మంత్రి శ్రీఅంబటి రాంబాబు ఆవిష్కరించారు ఈ కరదీపికలు ఆశ్రమ యొక్క ఏర్పాటు ఆవశ్యకత ఆనాటి పరిస్థితులు చరిత్ర ఆశ్రమంలో వసతి పొందుతున్న చిన్నారులు వృద్ధులు సమాచారాన్ని ఆశ్రమం ప్రారంభం నుండి ఇప్పుడు వరకు దాతల వివరాలు జమా ఖర్చులు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ కరదీపికలు పొందుపర్చి ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు ఆశ్రమం చైర్మన్ గరికపాటి శంకర్రావు జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు గారికి శాలువాతో పూలదండ సత్కరించి జ్ఞాపిక అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు బాసులింగారెడ్డి దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేవస్థానం చైర్మన్ అంబటి బ్రహ్మయ్య డైరెక్టర్ కట్టమూరి శంకర్రావు దేవరంపాడు సర్పంచి పత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావురాజుపాలెం సర్పంచి పులిబండ్ల అశోక్ కుమార్ అనుపాలెం సర్పంచి శ్రీనివాస్ రెడ్డి నెమలిపురి ఎంపీటీసీ కందు కూరి నాగేశ్వరరావు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెంమార్కెట్ యార్డ్ మాజీ చైర్మన తోట మోహన్ మలిశెట్టి గోవర్ధన మిరియాల శ్రీనివాసరావు అంకమ్మరాజు సీతారామయ్య గురవయ్య పసుపులేటి రామాంజనేయులు ఈ కరదీపిక ముద్రణకు సహకరించిన దాతలకు ఆశ్రమ చైర్మన్ గరికపాటి శంకర్రావు కృతజ్ఞతలు తెలిపారు,ఆశ్రమంలో చిన్నారులు, సంస్థ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## బంగారమ్మ గుడి వద్ద మెయిన్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి....



కొత్తపేట( ప్రజాపాలన ప్రతినిధి): రావులపాలెం– పలివెల వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో కొత్తపేట గ్రామం కొత్త రామాలయం నుండి కాపు కళ్యాణ మండపం వరకు గల మెయిన్ రోడ్డు పనులు చేపట్టక పోవడం వల్ల ప్రయాణికులు, గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రత్యేకించి గ్రామ దేవత బంగారం గుడి వద్ద పెద్ద పెద్ద గోతులు, గొప్పులతో రోడ్డు ప్రమాదకరంగా ఉంది. వాహనాలు సైతం బోల్తా పడుతున్నాయి. ప్రజలు అవస్థను గమనించి రహదారులు భవనాల శాఖ అధికారులు చర్యలు వెంటనే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ గ్రామస్థుల తరపున కోరుతుంది. పలివెల నుండి రావులపాలెం వరకు రూ. 8.42 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు ఆధునిక ఆధునీకరణ పనులు జరిగాయి. అయితే ఈ కొద్ది భాగాన్ని వదిలివేయడం కారణంగా కొత్తపేట నుంచి ప్రయాణించే వారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందుగా కనీసం రోడ్డుకు ప్యాచ్ వర్క్ అయినా చేయాలని ఈ సందర్భంగా ఆర్%డ%బీ అధికారి వారికి విన్నవించుకోవడం జరిగింది. కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బూసి భాస్కర్ రావు, మండల రైతు అధ్యక్షుడు చోడపనీడి భాస్కర్ రావు. జిల్లా టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి చంటిబాబు. పంచాయతీ సభ్యులు బయ్యే రాంబాబు పప్పుల ఏసు. బూసి విష్ణుమూర్తి. చోడపనీడి బాబు. అద్దంకి సాయి. ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు,

## గడప గడపకు ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరణ



విజయవాడ, పరిపాలన ప్రతినిధి : ప్రజల గుండెల్లో జగనన్న సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 31 వ డివిజన్ – 214 వ వార్డు సచివాలయం పరిధిలో గురువారం స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి ఆయన పర్యటించారు. సచివాలయ పరిధిలోని 1,219 గృహాలలో, 493 ఇళ్లను సందర్శించారు. పర్యటనలో ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. ప్రతి ఇంటా ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. బూస్టర్ డోస్ వేయించుకున్నారా..? లేదా..? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దిశ యాప్ డౌన్ లోడ్ చేసుకోవడంపై పలువురికి అవగాహన కల్పించారు. అనంతరం పాదయాత్ర ద్వారా పరిష్కృతమైన పలు సమస్యలకు సంబంధించి లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాజు, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు భోగాది మురళి, సామంతపూడి గోవిందరాజు(చిన్నా), పట్టాభి రామరాజు, మానం వెంకటేశ్వరరావు, బెజ్జం రవి, వెంకటరెడ్డి, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 18వ వార్డు ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: 18 వ వార్డు ప్రాంతమైన రమణ కాలనీని స్థానిక నగర పంచాయతీ కమిషనర్ జయరాం తనిఖీ చేపట్టారు ఈ తనిఖీల్లో భాగంగా రానున్న వర్షాకాలం దృష్ట్యా కాలు వలలో మురికి నీరు ఆగకుండా తగు చర్యలు చేప ట్టారు మూత లేని నీటి కుళాయిలకు మూతలు బిగిం చే ఏర్పాటు చేశారు. వార్డులోని ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాదరెడ్డి మునిసిపల్ సిబ్బంది సచివాలయ సి బ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన మండల విద్యాధికారి బాలాజీ



నందిగామ జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల వనరుల కేంద్రం దగ్గర స్థానిక మండల వి ద్యాధికారి బి బాలాజీ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు మొదటి విడతగా 39 వేల పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బంగారు దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్ర భుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం స్థానిక బంగారు కొట్ల సెంటర్ ముత్యాల రోడ్డు నందు డోగుపర్తి రామారావు (రాము) వారి నూతన విశ్వే శ్వ రయ్య గోల్డ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొ న్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయనను షాపు వారు శాలువాతో ఘనంగా సత్కరించారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 24, జూన్ 2022


## సామాన్యుని రాజకీయ అసామాన్యుడు

‘ఇవాళ ఈ గోడలు పరదాల మాదిరి కదులుతున్నాయి. కాని పునాదులే కదలాల్సి ఉన్నది’ అని హిందీ కవి దుష్యంత్ కుమార్ రచించిన కవితను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యంత ఇష్టంతో చదువుతూ ఉంటారు. ‘హెూంగే కామియాబ్.. హెూంగే కామియాబ్ ఏక్ దిన్’ (ఏదో ఒకరోజు విజయం సాధిస్తాను) అన్న పాటను కూడా ఆయన తన ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశాల్లో పాడుతుంటారు. భారతీయ జనతా పార్టీ విజృంభణ పవనాలలో వందేళ్లకు పైగా చరిత్ర గల కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు కకావికలయిన తరుణంలో కేజ్రీవాల్ ఒక్కరే విజయ కేతనం ఎగురవేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించిన పదేళ్లకే ఆ పార్టీకి ఆయన దేశ వ్యాప్తంగా ఉనికిని సాధించారు. అనేక రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల్లో ఆప్‌కు విజయం సాధించారు. ఇటీవల పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అఖండ విజయం సాధించిన తర్వాత కాంగ్రెస్‌తో సహా ప్రాంతీయ పార్టీల అధినేతలు ఎవరూ ఆప్ అధినేతను అభినందించి ఉండకపోవచ్చు. అంతమాత్రాన కేజ్రీవాల్ విజయం విలువ తరిగిపోదు. కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కేజ్రీవాల్ నుంచి నేర్చుకోవాల్సింది ఏమిటి?పంజాబ్‌లో విజయం సాధించిన రెండు రోజుల్లోనే కేజ్రీవాల్ 9 రాష్ట్రాల్లో తన పార్టీ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. ముఖ్యంగా ఈ సంవత్సరాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే గుజరాత్‌కు ఆయన సందీప్ పాథక్‌ను రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమించారు. గుజరాత్‌లో ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ గాంధీనగర్, సూరత్ మునిసిపల్ కార్పోరేషన్లలో 64 వార్డులను గెలుచుకుంది. ఢిల్లీ ఐఐటీలో అధ్యాపకుడైన సందీప్ పాథక్ తెరవెనుక వ్యూహకర్తగా ఆప్ పార్టీ వర్గాలు భావిస్తాయి. ఎన్నికల సర్వేలు జరపడం, సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం, కేడర్‌ను నిర్మించడంలో దిట్ట అయిన సందీప్ పాథక్‌ను గుజరాత్ ఇన్‌ఛార్జిగా నియమించడంలోనే కేజ్రీవాల్ దృష్టి ఎటువైపు మళ్లుతున్నదో అర్థం చేసుకోవచ్చు. గుజరాత్‌లో మోదీని ఢీకొనడం సామాన్యమైన విషయం కాదని కేజ్రీవాల్‌కు తెలుసు. అయితే అంతమాత్రాన వెనుకంజవేసే తత్వం కాదు ఆయనది. అలా రాజీపడే తత్వమే ఉంటే ఆయన ఐఐటిలో చదివిన తర్వాత తాను చేరిన ఐఆర్ఎస్ సర్వీస్‌కు రాజీనామా చేసి అవినీతికి వ్యతిరేకంగా సంస్థను స్థాపించి, అన్నా హజారే ఉద్యమంలో పాల్గొనే ధైర్యం చేసి ఉండేవాడు కాదు. ఆమ్ ఆద్మీ పార్టీని నిర్మించి అనేక ఆటుపోట్లను తట్టుకుని, జైలు శిక్షను కూడా భరించి పోరాడి ఉండేవాడు కాదు.ఢిల్లీలో రెండు సార్లు మోదీ ధాటిని తట్టుకుని సుస్థిరంగా నిలబడ్డ నేత అరవింద్ కేజ్రీవాల్. ఇవాళ పంజాబ్‌లో అఖండ విజయం సాధించిన తర్వాత కేజ్రీవాల్ అనే శక్తిని తక్కువ అంచనా వేయడం సరైంది కాదన్న విషయం అనేక మందికి అర్థమవుతోంది. సైద్ధాంతికంగా భారతీయ జనతా పార్టీని దెబ్బతీయగలిగిన రాజకీయ పార్టీలు ఏవీ సమీప భవిష్యత్‌లో ఉద్భవించే అవకాశాలు కనపడని తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ తనను తాను మలుచుకున్న తీరు, బిజెపి లక్ష్యంగా పెట్టుకున్న ఓటు బ్యాంకును కూడా తన వైపుకు తిప్పుకున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీతో పాటు అనేకమంది ప్రతిపక్ష నేతలు బిజెపి ఓటు బ్యాంకును తమ వైపుకు తిప్పుకునేందుకు నానా మతపరమైన విన్యాసాలు చేశారు. తీర్థయాత్రలు చేశారు. తాము కూడా దేశ భక్తులమేనని ప్రకటించుకున్నారు. కానీ వారెవ్వరినీ నమ్మని ప్రజలు కేజ్రీవాల్‌ను విశ్వసించారు. కేజ్రీవాల్ జరిపే ప్రతి సమావేశమూ దేశభక్తి గీతాలతో, స్వాతంత్ర్య సమరయోధుల ప్రశంసలతో ప్రారంభమవుతుంది. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, బాబా సాహెబ్ అంబేడ్కర్ లాంటి నేతలను స్మరించకుండా ఆప్ సమావేశాలు ప్రారంభం కావు. హనుమాన్ చాలీసా తనకు కంఠతా వచ్చని ఆయన ఒక సందర్భంలో నిరూపించుకున్నారు. ఇటీవల పంజాబ్ ముఖ్యమంత్రిగా భగవత్‌మాన్ సర్దార్ భగత్‌సింగ్ పుట్టిన గ్రామం ఖట్కర్ కలాన్‌లో ప్రమాణ స్వీకారం చేయడం విస్మరించదగిన విషయం కాదు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పాఠ్య ప్రణాళికలో దేశభక్తిని ఒక పాఠ్యాంశంగా చేర్చిన ఘనత కూడా కేజ్రీవాల్‌కే దక్కుతుంది. దేశభక్తి విషయంలోనే కాదు, మత రాజకీయాల విషయంలో కూడా బిజెపిని కేజ్రీవాల్ సమర్థంగా ఎదుర్కోగలిగారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మతకల్లోలాలు జరిగాయి. యూనివర్సిటీల్లో విద్యార్థులపై దాడులు జరిగాయి. పౌరసత్వ చట్టానికి నిరసనగా షాహీన్‌బాగ్‌లో నెలల తరబడి ప్రదర్శనలు జరిగాయి. వాటి వెనుక రాజకీయాలు తెలిసిన కేజ్రీవాల్ ఈ వివాదాల్లో తల దూర్చలేదు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అధికరణ రద్దును కూడా ఆయన సమర్థించారు. కుడి, ఎడమ వాదాల మధ్య వ్యూహాత్మకంగా మధ్యే వాదాన్ని అవలంబించారు. తద్వారా ఢిల్లీలో ఓటు బ్యాంకు మెజారిటీ, మైనారిటీల మధ్య చీలకుండా కాపాడుకోగలిగారు. అటు మెజారిటీ వర్గాలు, ఇటు మైనారిటీ వర్గాలు ఆయనకు మద్దతునిచ్చాయి. ఇవాళ బిజెపిని రాజకీయంగా తట్టుకోవాలంటే ఏ వైఖరి అవలంబించాలో తెలిసిన నేతగా తనను తాను రుజువు చేసుకున్నారు. ఢిల్లీలో లోక్‌సభలో మొత్తం ఏడు సీట్లను బిజెపికే కట్టబెట్టిన ఢిల్లీ ప్రజలు అసెంబ్లీలో మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి 70 సీట్లలో 62 సీట్లు కట్టబెట్టి ఘన విజయం అందించారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి విషయంలో కేజ్రీవాల్ గత ప్రభుత్వాల కంటే తాను ఎన్నో రెట్లు మెరుగని నిరూపించుకున్నారు. సామాన్యుల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అత్యంత ఆధునికంగా, అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దిన ఘనత దేశంలో తొలుత కేజ్రీవాల్‌కే దక్కుతుంది. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య ప్రతి ఏడాదీ 2 లక్షల చొప్పున పెరుగుతుండగా, ప్రస్తుతం దాదాపు 17 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి ఏడాదీ అదనంగా విద్యకు బడ్జెట్‌ను రెట్టింపు చేసి రూ.6600 కోట్లకు పెంచిన కేజ్రీవాల్ ఆరోగ్యానికీ అంతకంటే ఎక్కువగా రూ. 7500 కోట్లు కేటాయించి తన ప్రాథమ్యాలేమిటో నిరూపించుకున్నారు. ఢిల్లీలో అడుగడుగునా సామాన్యులకు మొహల్లా క్లినిక్‌లు లభ్యమవుతాయి. తాజాగా ప్రతి మెట్రో స్టేషన్‌లో ఈ వైద్యశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనధికార కాలనీలు, మురికివాడల అభివృద్ధికి రూ. 8వేల కోట్లు కేటాయించడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం, 20వేల వరకు లీటర్ల వరకు ఉచిత నీటి సరఫరా, మహిళలకు ఉచిత బస్సు రవాణా మొదలైన పథకాలు ఆయన ప్రభుత్వంపై జనాదరణ పెరిగేలా చేసింది. అదే సమయంలో రహదారులు, ఫ్లైఓవర్లు వంటి కనీస మౌలిక సదుపాయాల నిర్మాణం విషయంలో కూడా కేజ్రీవాల్ ప్రభుత్వం ఎక్కడా వెనక్కు తగ్గలేదు.విచిత్రమేమంటే అనేక ఉచితాలను సమకూరుస్తున్నప్పటికీ ఢిల్లీ రెవెన్యూ మిగులును సాధించగలుగుతోంది, 2019-20లో రూ. 9354 కోట్ల మేరకు, 2020-21లో రూ.7239 కోట్ల మేరకు ఢిల్లీ రెవిన్యూ మిగులును సాధించిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలే తేల్చాయి. అన్ని రాష్ట్రాలకంటే తక్కువగా కేవలం 0.7 శాతం మాత్రమే ఆర్థిక లోటును కనపరుస్తూ, ఒక వైపు ప్రభుత్వ వ్యయాన్ని భారీ ఎత్తున పెంచుతూనే, ప్రజలకు ఉచితాలను సమకూరుస్తూనే, గత అయిదేళ్లుగా రెవిన్యూ మిగులును సాధించగలగడం కేజ్రీవాల్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సమర్థతకు నిదర్శనం. గత అయిదారేళ్లలో ఢిల్లీ అభివృద్ధి రేటు 11%--%23 శాతం మేరకు ఉన్నది, దేశ జనాభాలో 1.49 శాతం ఢిల్లీలో ఉన్నప్పటికీ జీడీపీలో ఢిల్లీ వాటా 4.4 శాతం. ఢిల్లీ తలసరి ఆదాయం 3.54 లక్షలు కాగా ఇది జాతీయ తలసరి ఆదాయం కంటే మూడు రెట్లు ఎక్కువ.‘మీరు ఉచితాలను ఏ విధంగా ఇవ్వగలుగుతున్నారు?’ అని అడిగినప్పుడు కేజ్రీవాల్ ఇచ్చిన సమాధానం చాలా మందిని ఆశ్చర్యపరుస్తుంది. ‘మంత్రులకు, ఎమ్మెల్యేలకు కోట్లాది రూపాయల మేరకు ఉచితంగా సౌకర్యాలు సమకూరుస్తున్నప్పుడు ప్రజల సంక్షేమానికి ఖర్చు పెడితే తప్పేముంది?’ అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ‘పరిమిత డోస్‌లో ఉచితాలను సమకూర్చడం ఆర్థిక వ్యవస్థకు మంచిది. దాని వల్ల ప్రజల చేతుల్లో అధికంగ డబ్బు ఆడుతుంది. ప్రజలపై అదనపు పన్నులు వేయనవసరం లేకుండా, బడ్జెట్ లోటు లేకుండా ఉచితాలు ఇవ్వడం ఆరోగ్యకరం’ అని ఆయన చెప్పారు. అంతేకాదు, ఫ్లైఓవర్లు, ఇతర నిర్మాణాలను సకాలంలో కేటాయించిన వ్యయం కంటే తక్కువ ఖర్చుకు పూర్తి చేయడం ద్వారా మిగిలిన మొత్తాన్ని ఉచితాలను సమకూర్చగలుగుతున్నానని ఆయన ఒక సందర్భంలో చెప్పుకోగలిగారు. ఉదాహరణకు మంగోల్ పురి నుంచి మధుబన్ చౌక్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.423 కోట్లు కాగా దాన్ని రూ.323 కోట్లకే పూర్తి చేశారు. ఈ వంద కోట్లను సబ్సిడీలకు మళ్లించాను. ఒక్క ఫ్లై ఓవర్ల నిర్మాణాల్లోనే రూ. 500 కోట్లు ఆదాచేశాము అని ఆయన చెప్పారు. ఉచితాల కోసం భారీ ఎత్తున అప్పులు చేసి, ప్రజలపై పన్నులు పెంచి, అంచనా కంటే అత్యధిక మొత్తం వేల కోట్ల ప్రజాధనం వృధా చేసి కొల్లగొట్టే ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేజ్రీవాల్ నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదా?కేజ్రీవాల్ టీమ్‌లో అత్యధికులు విద్యాధికులు, ఇంజనీర్లు, డాక్టర్లు, యువకులు. ఢిల్లీలో అనేకమంది ప్రముఖ జర్నలిస్టులను ఆయన తన టీమ్‌లో చేర్చుకున్నారు. పార్టీకి సహాయపడే ఒకరిద్దరు వ్యాపారవేత్తలకు ఆయన రాజ్యసభ సీట్లు ఇచ్చినప్పటికీ అత్యధికులు విద్యావంతులు, మేధావులు. తన మంత్రివర్గంలో కాని, అసెంబ్లీ, రాజ్యసభ సీట్లలో కాని ఆయన ఎక్కడా బంధు ప్రీతికి, కుటుంబ సభ్యులకు తావివ్వలేదు. లంపెన్ శక్తులను చేరనివ్వలేదు.

# ఆదివాసీ మహిళ, ఆ ఎంపికే కొంత ఘనత!



ఎన్ని విషయాలు తెలిస్తే అన్ని సందేహాలు. ఎంత ఆలోచన ఉంటే అంత శంక. ఫలితం.. మనశ్శాంతి ఉండదు. ఎంతో కొంత మంచి ఉన్నా సంతోషించే మనసు ఉండదు. దేవుడా, ఈ వివేచనా భారాన్ని మోయలేము, ఇంత అమాయకత్వమో అజ్ఞానమో ప్రసాదించు తండ్రీ అని మొరపెట్టుకోవాలనిపిస్తుంది. లేకపోతే ఏమిటి, ఒక ఆదివాసీ, పైగా మహిళా ఆదివాసీ భారతదేశ రాష్ట్రపతి కాబోతుండగా, ఆ పరిణామంలోని ప్రగతిశీలతకు ముగ్ధులము కాకుండా, ఎందుకు ప్రశ్నార్థకాలు?నిజమే కదా, పూర్తి భిన్నత్వంలో, కీకారణ్యాలలో, వేరు సంస్కృతితో, ప్రాకృతిక జీవనాధారాలతో బతుకుతూ చదువుకున్నవారమని, అధికులమని అనుకునే నాగరికుల చేతిలో దోపిడిని, వ్యవస్థల ఉక్కుపాదపు హింసను అనుభవించే ఆదివాసీ సమాజాల నుంచి ఒక వ్యక్తి, రైసినాహిల్స్‌కి ఆరోహణ చేస్తున్నప్పుడు, అందులో ఒక కవితా న్యాయం ఉంది కదా? నిజమైన సాధికారత లేకపోవచ్చు, ఉత్సవ విగ్రహమే కావచ్చు, కానీ, ప్రతీకలకు కూడా ఏదో ప్రయోజనం ఉంటుంది కదా?కాబట్టి, ద్రౌపది ముర్ము అభ్యర్థిత్వాన్ని, ఆ తరువాత సంక్రమించే రాష్ట్రపతిత్వాన్ని మొదట ఆహ్వానిద్దాం. ఈ హడావుడి అంతా ముగిశాక, ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ లాగే ఆమె కూడా నిశ్శబ్దంగా, నిరాడంబరంగా, అనామకంగా తన విధులు నిర్వహిస్తూ, అయిదేళ్ల తరువాత నిష్క్రమిస్తారు.జనతాపార్టీ అనే 1970ల నాటి ప్రయోగంలో తమ పూర్వీకులు జనసంఘీయులు ఉన్నారు కాబట్టి, రాష్ట్రపతిగా నీలం సంజీవరెడ్డి ఎంపికలో బిజెపి భాగస్వామ్యం కూడా ఉన్నదనవచ్చు. కానీ, తామే నిర్ణాయకంగా ఉన్న కూటమిలో, తమ మాటే చెల్లుబాటయ్యి బిజెపి చేసిన రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికల్లో ద్రౌపది ముర్ముది మూడోది. మొదటిది అబ్దుల్ కలామ్‌ది. శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్న వ్యక్తిని రాష్ట్రపతిని చేయడం మొదటిసారి కానీ, ముస్లిమ్‌ను రాష్ట్రపతి చేయడం కాంగ్రెస్ అంతకు మునుపే రెండుమార్లు చేసింది. పూర్తి కాలం పాలించిన కాంగ్రెసేతర ప్రభుత్వం హయాంలో, అందులోనూ ‘హిందుత్వ’ రాజకీయపక్షం హయాంలో ముస్లిమ్ రాష్ట్రపతి కావడం మాత్రం విశేషమే. 2017లో దళితుడిని రాష్ట్రపతి చేయడం కూడా విశేషమే అయినప్పటికీ, అదే ప్రథమం కాదు. 1990 దశకం ద్వితీయార్థంలో కాంగ్రెస్, మధ్యేవాద పార్టీల కూటమి అధికారంలో ఉన్న కాలంలో కెఆర్ నారాయణన్ రాష్ట్రపతి అయ్యారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న యుపిఎ కాలంలో ప్రతిభాపాటిల్ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మొదటి మహిళా రాష్ట్రపతి ఆమే. ప్రస్తుతం బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ మహిళా అభ్యర్థిని ఎంపిక చేసినప్పటికీ, ద్రౌపది ముర్ము విశిష్టత ఆమె ఆదివాసీ నేపథ్యమే. ఈ ఘనతను భారతీయ జనతాపార్టీకి, దాని మిత్రపక్షాలకు ఇవ్వవలసిందే. మహిళా ఓట్లు ఆదివాసీ ఓట్ల మీద గురిపెట్టి బిజెపి ఈ ఎంపిక చేసిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి కానీ, అందులో తప్పుపట్టవలసింది ఏముంది? వివిధ సామాజిక శ్రేణులలో తమ ప్రాబల్యం పెంచుకోవడానికే కదా, వారికి రాజకీయాల్లో, అధికారంలో ప్రాతినిధ్యాన్ని, భాగస్వామ్యాన్ని కల్పిస్తారు? అయితే, భారతీయ జనతాపార్టీ కేవలం ఓట్ల కోసమే ఆదివాసీ మహిళకు ఈ గౌరవం ఇస్తున్నదనుకోలేము. హైందవ సమాజ ఛత్రం కిందికి ఆదివాసులను సమీకృతం చేయడానికి వారు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నంలో ఇది కూడా ఒక భాగం. ‘హిందుత్వ’ రాజసూయంలో ఇదొక ముందడుగు.వివిధ సామాజిక అస్తిత్వాలకు చెందిన వారిని అత్యున్నత స్థానంలో ప్రతిష్ఠించడం ద్వారా ఆయా శ్రేణులను ఆకట్టుకోవడానికి గత నాలుగు దశాబ్దాల నుంచి పాలకపక్షాలు ప్రయత్నిస్తూ వచ్చాయి. అన్ని సార్లూ ఆకట్టుకోవడానికే కాదు, కొన్ని మార్లు ప్రతికూల విధానాలను సమతుల్యం చేయడానికి కూడా ఎంపికలు జరిగాయి. 1980 దశకం మొదట్లో సిక్కుల నుంచి మిలిటెంట్ పోరాటాలు ఎదురైనప్పుడు, అణచివేతను కానీ, పరిష్కార ప్రయత్నాలను కానీ సానుకూలంగా ప్రభావితం చేయడం కోసమని దూరదృష్టితో ఇందిరాగాంధీ జ్ఞానీ జైల్‌సింగ్‌ను రాష్ట్రపతి చేశారు. శ్రీలంక తమిళుల పోరాటంలో తాను కల్పించుకోవాలని భావిస్తున్న కాలంలోనే, రాజీవ్ గాంధీ తమిళుడైన ఆర్. వెంకట్రామన్‌ను రాష్ట్రపతి చేశారు. భారతదేశాన్ని అణ్వస్త్రదేశంగా లోకానికి చాటడానికి ఉత్సాహపడుతున్న కాలంలో అబ్దుల్ కలామ్ రాష్ట్రపతి అభ్యర్థి అయ్యారు. ‘మంచి ముస్లిమ్’ విషయంలో తమకు వ్యతిరేకత ఉండదని చెప్పడానికి కూడా వాజపేయి ప్రభుత్వానికి ఆ ఎంపిక ఉపయోగపడింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి కోసం ‘మరో మంచి ముస్లిమ్’ కోసం గాలింపు జరుగుతున్నదంటున్నారు కానీ, వాజపేయి కాలంలో ఉన్న కొన్ని సంస్కారాలకు ఇప్పుడు ఏమంత చెల్లుబాటు లేదు. చూడాలి, ఎవరవుతారో ఉపరాష్ట్రపతి అభ్యర్థి! తరువాత తరువాత రాష్ట్రపతులంటే రబ్బరుస్టాంపులన్న పేరుపడింది కానీ, మొదట్లో, రాష్ట్రపతి, ప్రధాని ఇద్దరూ దేశం స్వభావానికి మచ్చుతునకలుగా ఉండాలని అనుకునేవారు. బాబూ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి కావడం మొదటిసారీ, రెండోసారీ కూడా నెహ్రూకు ఇష్టం లేదు. చక్రవర్తుల రాజగోపాలాచారి ప్రథమ రాష్ట్రపతి కావాలని నెహ్రూకు ఉండేది. రాజాజీ రాజకీయంగా మితవాదే అయినా, సామాజికంగా ఉదారవాది. సామరస్య సహజీవనం వంటి విషయాల్లో నెహ్రూకు ఆయనకు అభిప్రాయాల సామ్యం ఉండేది. రాజేంద్రప్రసాద్ సామాజికంగా కూడా సంప్రదాయవాది. మహిళలకు రక్షణలు, హక్కులు కల్పించే హిందూ కోడ్ బిల్లు విషయంలో నెహ్రూ, రాజేంద్రప్రసాద్ అభిప్రాయాలు పూర్తి భిన్నమైనవి. సర్దార్ పటేల్ రాజేంద్రప్రసాద్ వైపు ఉన్నారు. ఆ రాజకీయ ఘర్షణలో నెహ్రూ గెలవలేకపోయాడు. అంతే కాదు, ఆ తరువాత జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో కూడా నెహ్రూ సమర్థించిన ఆచార్య కృపలానీ ఓడిపోయి, పటేల్ పక్షీయుడైన పురుషొత్తమ్ దాస్ టాండన్ గెలిచారు. రాజేంద్ర ప్రసాద్ మలి ఎంపిక కూడా నెహ్రూకు ఇష్టం లేదు. ఉపరాష్ట్రపతిగా ఉన్న రాధాకృష్ణన్ రాష్ట్రపతి కావాలని నెహ్రూ ఆశించారు. ఆ సమయానికి పటేల్ భౌతికంగా లేకపోయినా, పార్టీ అభిమతం రాజేంద్రప్రసాద్‌కు అనుకూలంగా ఉండడంతో, నెహ్రూ ఒప్పుకోక తప్పలేదు. ప్రధానమంత్రి అభీష్టానికి భిన్నంగా వ్యవహరించగలిగే శక్తి, చొరవ నాడు కాంగ్రెస్ పార్టీలో ఉండేవి. రాజేంద్రప్రసాద్ రెండు విడతల రాష్ట్రపతిత్వం 1962లో ముగిశాక, నెహ్రూ ఇష్టుడిగా రాష్ట్రపతి భవన్ ప్రవేశించిన రాధాకృష్ణన్ చైనా యుద్ధం తరువాత ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించి, కృష్ణమీనన్ రాజీనామా చేసేట్టు చేశారు. వి.వి. గిరి రాష్ట్రపతి కావడం దేశరాజకీయాలలో ఆసక్తికరమైన ఘట్టం. కాంగ్రెస్‌లో అంతర్గత పోరాటానికి రాష్ట్రపతి ఎన్నికను ఆలంబన చేసుకున్నారు ఇందిరాగాంధీ. అంతరాత్మ ప్రబోధం పేరుతో, అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు చేయమని పిలుపివ్వడం, వి.వి.గిరి గెలవడం కాంగ్రెస్‌లో ఇందిర స్థానాన్ని దృఢపరచిన పరిణామం. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వ్యక్తిగా, కార్మికోద్యమ నాయకుడిగా వి.వి. గిరి ప్రతిష్ఠాత్మక వ్యక్తే అయినప్పటికీ, ప్రత్యేకతను వ్యక్తంచేసే సంఘటనలేవీ ఆయన హయాంలో జరగలేదు. కేంద్ర కేబినెట్ తీర్మానం లేకుండానే, ఇందిర పంపిన ఎమర్జెన్సీ విధింపు ఆదేశం మీద సంతకం చేసిన రాష్ట్రపతిగా ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చరిత్రలో నిలిచిపోతారు. కాంగ్రెస్ అనుకూలతను ఎక్కడా దాచుకోకుండా వ్యవహరించారని ఆర్. వెంకట్రామన్‌కు పేరు వచ్చింది. మచ్చలేకుండా విజ్ఞతతో వ్యవహరించిన రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్‌ను చెబుతారు. చివరకు అబ్దుల్ కలామ్ కూడా 2004 ఎన్నికలకు ముందు ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని తాను నడుపుతాని, ప్రత్యేక అధికారాలిమ్మని వాజపేయిని వేధించాడంటారు. అధికార మార్పిడి సందర్భాలలో, మిశ్రమప్రభుత్వాల కప్పల తక్కెడ సన్నివేశాలలో రాష్ట్రపతులు క్రియాశీలంగా ఉండడానికి, తమ విచక్షణలను ఉపయోగించే అవకాశం వస్తుంటుంది. కానీ, బలమైన ప్రభుత్వాలు ఉన్న సందర్భాలలో వారు చేయగలిగేది ఏమీ ఉండదు. విదేశాలకు వెళ్లాలంటే కూడా ప్రధానమంత్రి అనుమతి ఇవ్వాలి. రామనాథ్ కోవింద్, వెంకయ్యనాయుడు గత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులతో పోలిస్తే తక్కువ విదేశీపర్యటనలు చేశారు. అవి కూడా ముప్పాతిక వంతు చిన్నాచితకా దేశాలకే. ప్రపంచానికి భారత ముఖంగా ప్రధాని ఒక్కరే తెలియాలనుకుంటే, ఇట్లాగే ఉంటుంది.గతంలో జైల్ సింగ్, వెంకట్రామన్ తాము ప్రాతినిధ్యం వహించే అస్తిత్వ శ్రేణులకు తమ ప్రభుత్వాల నుంచే సమస్యలు వచ్చినప్పుడు, ఆ సంక్లిష్ట సందర్భాలను ఎట్లా అధిగమించారో తెలియదు. స్వర్ణదేవాలయం ప్రాంగణం ముందు భక్తుల పాదరక్షలు శుద్ధి చేసే శిక్షను రాష్ట్రపతిగానే అనుభవించారు జైల్ సింగ్. మరి దేశంలోని అణగారిన వర్గాలకు ఎదురవుతున్న అత్యాచారాలను, అణచివేతను, వివక్షను ఆయా శ్రేణులకు చెందిన ప్రథమపౌరులు నిరసించడమో, కనీసం బాధపడడమో చేయాలి కదా? గత అయిదేళ్ల కాలంలో రామ్‌నాథ్ కోవింద్ దళితులతో సహా వివిధ బాధిత వర్గాల విషయంలో సహానుభూతి వ్యక్తం చేశారా? రేపు ద్రౌపది ముర్ము చేస్తారా? ఆదివాసీలు తమ మనుగడకే ముప్పు వచ్చిన సమయంలో కూడా ఈ దేశ వనరులను కాపాడడానికి ప్రయత్నిస్తున్నారు. గొంతెత్తినందుకు నిర్బంధంలో పడుతున్నారు. వారి తరఫున మాట్లాడినవారు కూడా అన్యాయంగా జైళ్లలో మగ్గుతున్నారు. ఏదో దేవాలయంలో చీపురు పట్టి ఊడుస్తున్న ద్రౌపది ఫోటో ఒకటి బుధవారం నాడు సామాజిక మాధ్యమాలలో కనిపించింది. శ్రమగౌరవాన్ని సూచించే ఆమె నిరాడంబరత వాంఛనీయమే! కానీ రాజ్యాంగ విలువలపై ఎంత దుమ్ము పేరుకుపోయిందో కూడా రేపు చూడగలగాలి!ముందే చెప్పినట్టు, ద్రౌపది ఏమీ చేయలేకపోయినా, చేయకపోయినా కూడా, ఆదివాసీ మహిళ ఈ దేశ రాష్ట్రపతి కావడం దానంతట అదే కొంత గొప్ప!


## కొత్త నిర్వచనం

నేను కాషాయ దేశ భక్తను..
కర్కశ దేశ భక్తను..
నాలోని దేశభక్తి
హింసను ప్రేమిస్తుంది
ధ్వంసను ప్రేరేపిస్తుంది!
నా దేశభక్తి నిరూపించుకోవాలంటే
కత్తి మొనకు విద్వేషం పూనాల్సిందే!
దేశంనిండా ఒకే ఒక మతం కోసం
లౌకికవాదాన్ని తెగ నరకాల్సిందే..

ఇక్కడ ఎవరికీ ఏ హక్కులూ లేవు
మీ నీడలో మీరు నిలబడి
ప్రశ్నిద్దామని అనుకుంటున్నారేమో..
మీ కాళ్ల కింద బుల్డోజరు తొండాలు లేచి
మీ ఉనికిని నిరంకుశకంగా కూల్చేగలదు..
రేపటి ప్రశ్నను.. భ్రూణహత్య చేసి
మీ నిదురలోకి పీడ కలల
విష వాయువులు నింపి
శాశ్వత సమాధి కట్టే దేశభక్తి నాది!

నేను పరమ దేశ భక్తను
పేదరికానికిజి
అమెరికా అధ్యక్ష యాత్రికుల
మధ్య గోడ కట్టి..
నిరుపేదల ఆకలి వాకిట్లో
ఉరితాళ్ళు పంచుతాను..
నేనే చావునొప్పి తెలియకుండా
లాలిత్యంగా చంపుతూ.. వెర్రిగా
నవ్వుకుంటాను..

దళితులు ముస్లింలు
హేతువాదులు బౌద్ధులు అర్బన్ నక్సలు
వీళ్లంతా..దేశ ద్రోహులు
గోమూత్రం పవిత్రమైనదంటే
సైన్సు వెదుకుతారు
యూనివర్సిటీల్లో భూత వైద్యం అంటే
పరాచకమాడతారుజి
సంజీవని మొక్క కోసం పరిశోధన అంటే
కోట్లు మింగడానికే అంటారు
వీళ్ళు దేశ ప్రగతి విరోధులు
నాదేశ భక్తి నిరూపించడం కోసం



వీళ్ళను నిరోధించడమే నా కర్తవ్యం
దేశం గుండెల మీద బుల్డోజరుని
నిలబెట్టి...

రాజ్యాంగాన్ని కూల్చేయమే
ఇప్పుడు పరమ ధర్మం!

– రత్నాజీ నేలపూరి

# జూలై 1 నుంచి పసుపు సేకరణ



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 23, ప్రజాపాలన :అక్రమ మార్గంలో పసుపు విక్రయాలు జరగకుండా పోలీసులు, మార్కెటింగ్ అధికారుల ప్రత్యేక నిఘాజాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాలజిల్లాలో పసుపు పండించిన రైతుల వద్ద నుంచి వచ్చే జూలై మాసం 1వ తేదీ నాటి నుంచి కొనుగోళు ప్రారంభిస్తున్నామని జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల ప్రకటించారు. గురువారం వీడియోకాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్.వి.రామాంజనేయులు, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కె.నాగమల్లిక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఆ ఈ సందర్భంగా జేసి మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లో 6,913 ఎకరాల్లో20,801 మెట్రిక్ టన్నుల పసుపు పండించారని చెప్పారు. జిల్లాలో పసుపు పండించిన 2,857 మంది రైతులకు గాను సగటున 7.5 టన్నుల పసుపు పండించారన్నారు. జిల్లాలో రైతుల వద్దనున్న పసుపు నిల్వ గురించి జిల్లా, గ్రామ కమిటీలతో మార్క్ ఫెడ్ శాఖ సర్వే నిర్వహించిందన్నారు. ఆ సర్వేలో రైతుల వద్ద ఇప్పటికీ 8,437 మెట్రిక్ టన్నుల పసుపు కొమ్ములు ఉన్నాయని తేలిందన్నారు. అందులో కనీసం 25 శాతం పసుపు కొమ్ములను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఒక్కో రైతు నుంచి గరిష్టంగా 30 క్వింటాళ్ల పసుపు సేకరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక క్వింటా పసుపుకు కనీస మద్దతు ధర 6,850 రూపాయల చొప్పున ధర నిర్ణయించిందన్నారు. జిల్లాలో ఆర్బీకే కేంద్రాల ద్వారా మాత్రమే పసుపు సేకరణ జరుగుతుందన్నారు. పసుపు పండించిన గ్రామాలు సుమారు 56 వరకు ఉన్నాయన్నారు. ఒక్కో గ్రామానికి వ్యవసాయ అధికారి, హార్టీకల్చర్ అధికారులను ఇన్చార్జ్లగా నియమించామన్నారు. రైతులు ఆర్ బీకేకేంద్రాల ద్వారా ఈ-క్రాప్లో తమ పేర్లను, పండించిన పసుపు పంట వివరాలను సీఎం యాప్లో నమోదుచేసుకోవాలన్నారు. వారం రోజుల పాటు పసుపు పండించే రైతుల వివరాలను సేకరిస్తారన్నారు. నమోదు ప్రక్రియ గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులు, పండ్ల తోట పెంపక సహాయకుల ద్వారా చేపడతారన్నారు.రైతులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.జిల్లాలో సేకరించే పసుపును స్థానికంగా ఉన్న సిడబ్ల్యూసి గోడౌన్లు లేదా కోల్డ్ స్టోరేజ్ల ద్వారా నిల్వ చేస్తామన్నారు. పసుపు పంట ప్రమాణికాలను, నాణ్యతను పరిశీలించి రైతుల నుంచి కొనుగోళ్లు వచ్చే నెల 1వ తేదీ నుంచి ప్రారంభిస్తామన్నారు. అలాగే జూలై 31 వరకు రైతుల నుంచి పసుపు సేకరిస్తామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణా రాష్ట్రాల నుంచి పసుపు జిల్లాకు వచ్చే ప్రమాదం ఉందని జేసి చెప్పారు. దీని కోసం పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిఘా పెట్టాలని అడిషనల్ ఎస్పీ రామాంజనేయులను కోరారు. అలాగే మార్కెట్ యార్డ్ చెకోపోస్టుల ద్వారా పసుపు వస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జేసి ఆదేశించారు. ఆర్ బీకే కేంద్రాల్లో వ్యవసాయ, హార్టీకల్చర్ అధికారులు పరిశీలించి ఆర్డీబీకేలకు రైతులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే సేకరించే పసుపులో నాణ్యత లేకుండా సరుకు నిల్వ కేంద్రాలకు వస్తే అక్కడ పరిశీలించిన తిరిగి వెనక్కి పంపుతామని మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ చెప్పారు.అలాగే భవిష్యత్తులో కూడా సంబంధిత సేకరణ సెంటర్ను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి జె.జ్యోతి, డిఎస్ఓ వి.పార్వతి, డిసిఓ ఎం. రాణి, పిడి డిఆర్డిఏ ఎం.శ్రీనివాస ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, తదితరుల పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పి, అడిషనల్ ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌ను సన్మానించిన జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్





పల్నాడు జిల్లా.నరసరావుపేట.జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు. ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా. ఆధ్వర్యంలో గురువారం పల్నాడు జిల్లా ఎస్పి రవి శంకర్ రెడ్డి ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ మరియు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ని కలిసి సన్మానించి యూనియన్ డైరీని ఆవిష్కరించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు తిర్లిక శ్రీనివాస రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిగం సుధీర్ బాబు , పల్నాడు జిల్లా జర్నలిస్ట్ నాయకులు ఎస్ కె షాహిద్, షేక్ నాగుర్ సుభాని పాల్గొన్నారు.

## వేగం పుంజుకున్న ప్రభుత్వ భవనాల నిర్మాణం పనులు



ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి) :ఆత్రేయపురం మండలంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు మరియు ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి..వెలిచేరు మరియు లొల్ల గ్రామాలలో సచివాలయ భవనాలకు ఈరోజు స్లాబ్ పనుల పరిశీలన సందర్భంగా ఎంపీడీఓ నాతి బుజ్జి మాట్లాడుతూ, ఇప్పటికే కట్టుంగ, వాడపల్లి, వసంతవాడ ,నార్కెడ్ మిల్లి తదితర గ్రామాలలో తొమ్మిది బిల్డింగ్ ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందనీ, రాబోయే పదిరోజులలో మరో నాలుగు భవనాల నిర్మాణాలు పూర్తి అవుతాయనీ, మిగిలిన భవనాల పనులు సైతం వేగంగా జరుగుతున్నాయని అన్నారు.. గడచిన మూడు రోజులలో మండలం లో అన్ని గ్రామాలకూ, భవన నిర్మాణాల నిమిత్తం 256 మెట్రిక్ టన్నుల సిమెంట్ ను ప్రభుత్వం సరఫరా చేసిందని ఆమె తెలిపారు.. ఈ పరిశీలనలో వెలిచేరు, లొల్ల గ్రామాల సర్పంచులు వేముల శ్రీనివాస్, కాయల జగన్నాథం, ఏఈ వీరభద్రరావు, దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట. జూన్ 23. (ప్రజాపాలన ప్రతినిధి) :లిసీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట పట్టణంలోని 23వ వార్డ్, ప్రశాంతి నగర్ - 2 సచివాలయం పరిధిలోని బొమ్మరిల్లు టవర్స్ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ మహిళలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి.. మంగళ హారతులు పట్టారు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరించారు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి గారు, రాష్ట్ర గ్రంధాలయ శాఖ చైర్మన్ మందపాటి శేషగిరి రావు. ఎన్నికల కోసం కాకుండా ఇవాళ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందు అన్నారు. వార్డ్ లో రూ. కోటి తో అభివృద్ధి పనులు చేపట్టామని...రూ. 70 లక్షల పనులు పూర్తి అయ్యాయని.. రూ.30 లక్షలతో చేపట్టే పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

## సంక్షోభం లోనూ సంక్షేమ పథకాలను అందించిన గొప్ప వ్యక్తి వైయస్ జగన్

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పల్నాడు జిల్లా . వినుకొండ జూన్ 23 (ప్రజా పాలన ప్రతినిధి. )సంక్షోభం లోనూ సంక్షేమ పథకాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి దక్కుతుందని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం వినుకొండ పట్టణంలోని, బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు జరిగిన..వినుకొండ నియోజకవర్గ స్థాయి వైఎస్సార్సీపీ ప్లీనరీ సమావేశంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా ప్రజలకు అందించి గొప్ప వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. అలాగే వినుకొండ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అందరం కలిసి జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి సీఎం చేసుకోవాలని... కోరారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , భారీ నీటిపారుదల శాఖ మాత్యులు అంబటి రాంబాబు , ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు , మాజీ ఎమ్మెల్యే మక్కేన మల్లికార్జున రావు .. తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలోనూ అవార్డులు సాధించాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 23, ప్రజాపాలన :పి.రంజిత్ బాషా అన్నారు.స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు 2021-22, కృష్ణాజిల్లా స్థాయి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో గురువారం ఉదయం కలెక్టరేట్ ని స్పందన మీటింగ్ హాల్లో జరిగింది. కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్లు అవార్డులు సాధించిన పాఠశాలలకు ప్రశంసా పత్రం, మెమెంటో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత విషయాలలో సమర్థతను గుర్తిస్తూ ఉత్తమ స్కోర్ సాధించిన పాఠశాలలకు ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డులలో ఓవరాల్ అవార్డు, 6సబ్ కేటగిరీ అవార్డులు ఉన్నాయని, పాఠశాలల మౌలిక సదుపాయాలు, నిర్వహణకు సంబంధించిన సమాధానాలు, ఫోటోల ఆధారంగా వారికి స్వచ్ఛత స్కోర్ వస్తుందన్నారు. దాని ఆధారంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 4,110 పాఠశాలలు ఈ పోటీలో పాల్గొనగా, 38 పాఠశాలలు అవార్డులు పొందాయన్నారు. ఈ 38 పాఠశాలల్లో ఎక్కువ స్కోర్ ఉన్న 14 పాఠశాలలను జాతీయ స్థాయి అవార్డుల కోసం నామినేట్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రాష్ట్రం నుండి వచ్చిన వాటి స్కోర్ ఆధారంగా 20 ఓవరాల్ అవార్డులు మరియు సబ్ కేటగిరీ నుంచి 6 అవార్డులు మొత్తం 26 అవార్డులను నేషనల్ స్వచ్ఛ విద్యాలయ పురస్కారు ఎంపిక కాబడతాయన్నారు. ఓవరాల్ అవార్డ్లో ఎంపికైన పాఠశాలలకు రూ.60 వేలు, సబ్ కేటగిరీలో ఎంపికైన పాఠశాలలకు రూ.20 వేలు సమగ్ర శిక్ష ద్వారా స్కూల్ గ్రాంట్ అదనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.జాయింట్ కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో జిల్లాను ముందుకు తీసుకువెళ్లడానికి ఈ అవార్డులు ప్రోత్సాహాన్ని ఇస్తాయని, ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో ఎక్కువ మొత్తంలో అవార్డులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి తహెరా సుల్తానా, సమగ్రశిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ.శేఖర్, మండల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు: డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



పిట్టలవానిపాలెం - ప్రజాపాలన : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో నిర్వహించారు.ముందుగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.సీఎం జగన్మోహనరెడ్డి పాలనలో సంక్షేమ పథకం అందని ఏ ఒక్క కుటుంబం లేదని, అన్ని కుటుంబాలకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా నెరవేర్చారని అన్నారు.ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందని కొనియాడారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు జన్మభూమి కమిటీ సభ్యులు, దళారులకే దక్కేవన్నారు. అయితే సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ, వార్డు సచివాలయా లను ఏర్పాటు చేసి, వలంటీర్ల ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కోన రఘుపతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కన్వీనర్ షేక్ బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుసేన్, మండల వైస్ ఎంపీపీ రామరాజు, గ్రామ సర్పంచ్ బోలగాని అరుణ సుబ్బారావు, మండల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీ, వార్డు మెంబర్లు,బాపట్ల నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి నాయకులు, మండల అధికారులు మరియు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా గుడివాడలో ఈనెల 29వ తేదీన సభకు చంద్రబాబు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 23: ఉమ్మడి కృష్ణాజిల్లా మినీ మహానాడుగ టిడిపి నేతలు నామకరణం చేశారు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలోని సభ జరగనున్న స్థలాన్ని మాజీ మంత్రులు మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర , టిడిపి నేతలు వర్ల రామయ్య, కొనకళ్ల నారాయణరావు,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తదితర టిడిపి నేతలు పరిశీలించారు. ఒంగోలు మహానాడు స్ఫూర్తితో నభూతో న భవిష్యత్ అన్న విధంగా గుడివాడలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 16 నియోజకవర్గాల స్థాయిలో మహానాడు జరుగుతుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. మహానాడు అనంతరం మామ ఎన్టీఆర్ స్వగ్రామమైన నిమ్మకూరులో చంద్రబాబు బస చేస్తారని , 30వ తేదీన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో పాల్గొని మచిలీపట్నం వెళ్తారని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు చెప్పారు. టిడిపి విజయకేతనానికి మహానాడుతో నాంది పలుకుతామని, రెండు లక్షల మందితో గుడివాడలో మహానాడు జరుగుతుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తెలియచేశారు. మహానాడు స్థల పరిశీలనలో టిడిపినేతలు వర్ల రామయ్య, బూరగడ్డ వేదవ్యాస్, బచ్చుల అర్జునుడు, బాబు రాజేంద్రప్రసాద్, టీడీపీ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## ఫౌంటెన్ పనులను పర్యవేక్షించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం నెహ్రూచౌక్ నందు సుమారు 10లక్షల వ్యయంతో ని ర్మించబోయే ఫౌంటెన్ తో కూడిన మినీపార్క్ పనుల ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుమున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారుఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దువ్వల రామకృష్ణ పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాల్లో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు



చిలకలూరిపేట ప్రజా పాలన ప్రతినిధి: చిలకలూరిపేటలో జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గారు పాల్గొన్నారు. తొలుత.. పురుషోత్తపట్నంలోని, ఎస్పీటీఆర్కేఎమ్ హైస్కూల్ నందు జరిగిన బైరా సంఘ మిత్ర గారి కుమార్తె నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం చిలకలూరిపేట మండలం, మురికి పూడి గ్రామంలో బట్టు సుధాకర రావు గారి కుమారుడి వివాహం వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిమాన నేత ఎంపీకు ఎంతో అభిమానంతో సాదర స్వాగతం పలికారు.

## జనసంఘ్ వ్యవస్థాపకునికి ఘన నివాళి



మచిలీపట్నం టౌన్ : జూన్ 23, ప్రజాపాలన : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని మచిలీపట్నం స్థానిక నాయుడుబడ్డీలు సెంటర్లో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు జిల్లా కార్యాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షులు పంతం వెంకట గజేంద్ర రావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అనంతరం మొక్కలు నాటడం జరిగింది తదుపరి గజేంద్ర మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతకర్త డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు 370 ఆర్టికల్ రద్దు చేయాలని కాశ్మీర్ ని భారత్లో విలీనం చేయాలని ఆనాటి ప్రధాని నెహ్రూ పరిపాలనకు వ్యతిరేకంగా బయటకు వచ్చి భారతీయ జనసంఘ్ ఏర్పాటు చేశారని అదే ఈ నాడు భారతీయ జనతా పార్టీ గా విరాజిల్లుతుంది అని శ్యాం ప్రసాద్ ముఖర్జీ కల లు కన్నా స్వరాజ్యాన్ని ఇప్పటి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదిశగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సెల్ కన్వీనర్ బొమ్మిడి గణేష్ జిల్లా ఉపాధ్యక్షులు తోట రంగనాథ రావు తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ పుణ్యం తోనే పేద వర్గాలకు ఉన్నత విద్య: కలెక్టర్ శివ శంకర్



సత్తెనపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి వారు ఉన్నత చదువులు చదువుకునేలా చేశారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం నత్తెనపల్లి నియోజకవర్గం పెదమక్కెన గ్రామ కూడలి లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ గుడి- గ్రంథాలయం లను జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లోతేటి లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఇప్పటికీ 33శాతం చదువు లేని వారు ఉన్నారని ఆయన అన్నారు. తన నియోజకవర్గంలోని పెదమక్కెన గ్రామంలో 27 అడుగుల అంబేద్కర్ గుడి ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. తాను పదో తరగతి చదివేటప్పుడు ఎక్కడో అక్కడ ఇక్కడ అంబేద్కర్ విగ్రహాలు ఉండేవని నేడు విగ్రహాలు లేని ప్రదేశం లేదని అందుకు కారణం ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత చదువులు చదువుకుని అంబేద్కర్ ఆశయాలను అందరికీ తెలియజేసే విధంగా విగ్రహాలు ఏర్పాటు చేసి తమ వంతు కృషి చేస్తున్నారు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఇంకా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వామిని చేయడం సంతోషకరమన్నారు. అణగారిన వర్గాల నుండి ఐఏఎస్, ఐపిఎస్ ల వంటి ఉన్నత చదువులు చదువుకోవడం శుభ సూచకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడం లో భాగంగా పేద , బడుగు వర్గాల వారు ఉన్నత చదువులు చదువుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పబలంతో అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలు చేపట్టి ఉన్నత చదువులు చదువుకోడానికి అవకాశం కల్పిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో ఒక జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది అన్నారు.

**డిజిటల్ లైబ్రరీకి ఏర్పాటు**

జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ఈరోజు శుభ దినం అని నత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామంలో అంబేద్కర్ గుడి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. విగ్రహం క్రింద ఏర్పాటుచేసిన గ్రంథాలయంలో రానున్న పది రోజుల్లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు తో పాటు లైబ్రరీలో అవసరమైన టేబుల్ లు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయాలు అయిన ఎడ్యుకేట్, ఆర్గనైజ్, సాధించు మూడు ఆశయాలను అందరూ అలవర్చుకోవాలని ఆయన సూచించారు. అంబేద్కర్ వారి ఐడియాలజీ గొప్ప వరం అని అన కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తి ని అర్థం చేసుకొని చదవాలి అని అన్నారు. అంబేద్కర్ సూచనలు అందరికీ అందాలి అన్నారు. కార్యక్రమానికి అంబేద్కర్ గుడి వ్యవస్థాపకులు గోళ్ళమూడి రాజా సుందర బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు..

## మినీ మహానాడు బహిరంగసభ ఏర్పాట్లపై గుడివాడ శోభన కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టిడిపి నాయకుల సమావేశం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 23: గుడివాడ నియోజకవర్గంలో చంద్రబాబు మినీ మహానాడు బహిరంగసభ ఏర్పాట్లపై గుడివాడ శోభన కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టిడిపి నాయకుల సమావేశం.సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమ, టిడిపి నేత వర్ల రామయ్య, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ వేదవ్యాస్ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, పలు నియోజకవర్గాల్లో టీడీపీ ఇంచార్జ్ లు ,జిల్లాలోని పలువురు టీడీపీ ముఖ్య నాయకులు.బహిరంగ సభ అనంతరం నిమ్మకూరులో చంద్రబాబు బస చేస్తారన్న నేతలు.

## సాగునీరు విడుదల



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 23: రైతాంగ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సాగుకు అనువైన సమయంలో ప్రభుత్వం సాగునీరు విడుదల చేసిందని ఇరిగేషన్ శాఖ డి.ఈ కొడాలి బాబు తెలియజేశారు . గుడివాడ ఇరిగేషన్ కార్యాలయంలో డి.ఈ కొడాలి బాబు మీడియాతో మాట్లాడారు. వ్యవసాయానికి కావలసిన సాగునీటిని రైవర్స్ కెనాల్ ద్వారా ఇప్పటికే విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.దిగువ ప్రాంతాల నుండి శివారు ప్రాంతాల వరకు ప్రతి ఒక్క రైతుకు సాగు నీరు అందేలా శాఖాపరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు డి ఈ చెప్పారు. సాగునీరు విడుదల కాకుండా రైతాంగ అవసరాలను దృష్టిలో ఉంచుకొని తొలుత సాగు ప్రారంభించిన ఏరియాల్లో నీరు విడుదల చేశామని, ప్రతి ఒక్క రైతుకు సాగునీరు అందెలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, రైతాంగం నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఇరిగేషన్ డి ఈ బాబు విజ్ఞప్తి చేశారు.

## పేదల అన్నం బండిని ప్రారంబించిన సిద్దు...

**ప్రతి పేదవాడి కడుపు నింపడమే లక్ష్యం**




కావలి జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి :డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ప్రతి పేదవాడు కడుపు నింపాలనే సంకల్పంతో కావలిలో పవన్ అన్న పేదల అన్నం బండిని ప్రారంబించినట్లు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల నాయకుడు, జనసేన నేత సిద్దు తెలిపారు. గురువారం కావలి ఏరియా వైద్యశాలలో పవన్ అన్న పేదల అన్నంబండిని ప్రారంబించి 100 మంది పేదలకు ,రోగులకు ఆకలి తీర్చారు. అనంతరం పవన్ అన్న పేదల అన్నం బండి నిర్వాహుకుడు సిద్దు మాట్లాడుతూ ఆకలితో పస్తులుండే పేదవాడి ఆకలి తీర్చటమే నా లక్ష్యం అన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు ఏరియా హస్పటల్ ముందు ఉదయగి బ్రిడ్జి సెంటర్ లో ఈ అన్నంబండి ఉంటుందని ప్రతి పేదవారికి రుచికరమైన,నాణ్యతతో కూడిన అన్నం అందిస్తామన్నారు.ఆదివారం మాత్రం విరామం ఉంటుందన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరిస్తామన్న నా స్నేహితులు, శ్రేయోభిలాషులకు,ముందుగా ధన్యవాదాలు తెలిపారు.పవన్ అన్న పేరుతో నిర్వహించే పేదల అన్నంబండి కావలిలో నేను ఉన్నంతకాలం నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. ఈ విషయం జనసేన పార్టీ అద్యక్షుడు పవన్ కళ్యాణ్ కు కూడా వివరించటం జరిగిందన్నారు. ఆయన కూడా అభినందించి ఇంతటి మంచి కార్యాక్రమన్ని కొనసాగించాలని ధైర్యం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తోట శేషయ్య ,దళిత సంఘర్షణ జిల్లా అద్యక్షుడు ఎస్ మల్లి ,విద్యార్థి సంఘ నాయకుడు విజయ్,తిరుపతి స్వామి,మనోజ్,మౌలాలి, సురేష్,చంటి,విజయ్ కృష్ణ,తరుణ్, మనోహర్,బాలు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు... నలుగురికి తీవ్ర గాయాలు



చిలకలూరిపేట : 23-జూన్((ప్రజా పలన ప్రతినిధి) జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్ డిపో వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో నలుగురిగి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని రాగన్నపాలెంకు చెందిన ఎం.వెంకట్రావు తన కుమార్తెకు అన్నప్రాసన చేయించేందుకు పెదకాకాని వెళ్లారు. కార్యక్రమం పూర్తి చేసుకుని ఆటోలో తిరిగి వస్తున్నారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో వద్దకు చేరుకునేసరికి చీరాల ఆర్టీసీ డిపోకు చెందిన హైర్ ఆర్టీసీ డిపో ఆటోను పక్కగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకట్రావు, గురునాధం, శివపార్వతి, హారికలు గాయపడ్డారు. ఆటోలో మరో ముగ్గురు మహిళలు, మరో ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. వారికి ఎటువంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న చిలకలూరిపేట 108 సిబ్బంది ఈఎంటీ వై. శోభన్‌బాబు, పైలెట్ కోటేశ్వరరావులు ప్రథమ చికిత్స అందించి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.

## సంధిపూడిలో ఆగని ఆక్రమణల పర్వం.....


### పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం మహిళా సర్పంచ్ ననే చులకన భావమా...?





ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): కోనసీమ జిల్లా ఆలమూరు మండలం సందిపూడిలో గత కొన్ని నెలలుగా ఆక్రమణల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. గ్రామంలోకి వెళ్లె ప్రధాన రహదారి వెంబడి ఈ అక్రమాల పర్వం కొనసాగడంతో ఆ గ్రామ మొదటి పౌరురాలే స్వయంగా రంగంలోకి దిగి ఆక్రమణలను ఆపేందుకు పలుమార్లు ఫిర్యాదులు ద్వారా మండల అధికారులతో ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని సర్పంచ్ తోట భవాని తన ఆవేదనను వ్యక్తం చేశారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ మొదటి పౌరురాలు, సర్పంచుకు ఉన్న అధికారాలు మరి ఎవరికి ఉండవని.. గ్రామ పంచాయతీలో చేసిన ప్రజలకు ఉపయోగపడే తీర్మానానికి తిరుగు ఉండదని మన రాజ్యాంగం చెప్పుతున్నా దీనిపై అధికార యంత్రాంగం ఎందుకు చర్యలు చేపట్టడంలేదో వారికే తెలియాలి అని అన్నారు. అడుగు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గోడలు నిర్మిస్తే 100 మంది పోలీసులతో జిల్లా యంత్రాంగం అంతా అక్కడికి చేరుకొని నేలమట్టంచేసిన ఈ ప్రభుత్వానికి ప్రభుత్వ స్థలాలు ఇంతిలా ఆక్రమ గురవుతున్నా ఎందుకింత అలసత్వము వహిస్తున్నారో వారికే తెలియాలి. ప్రజాసేవలో పదిమందికి ఉపయోగపడే నిర్మాణాలు నిర్మిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదని, వ్యక్తిగతంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు నిర్మించి గ్రామంలోకి వెళ్ళే ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తానంటే... ప్రజల సహకారం తీసుకుని ఎంత దూరమైనా వెళ్తానని సర్పంచ్ హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులకు తలొగ్గి తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు త్వరలోనే సరైన గుణపాఠం చెబుతామని... మహిళ సర్పంచ్ నని చిన్న చూపుచూస్తే త్వరలోనే ప్రభుత్వ అధికార యంత్రాంగమంతా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అధికారులను సర్పంచ్ తోట భవాని హెచ్చరించారు. అధికార పార్టీ నేతల వత్తిళ్లతో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న అధికారులు... ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు, ప్రజల్లో చులకన భావం తెచ్చుకోకుండా మీ కుండే అధికారాన్ని ప్రజా శ్రేయస్సు ఉపయోగించి భారత రాజ్యాంగం ద్వారా గ్రామ పంచాయతీకి ఇచ్చిన అధికారాలను కాపాడాలని కోరుకుంటున్నామని సర్పంచ్ అన్నారు. మీడియా వారి సహకారంతో దీనిపై ఉద్యమం చేపట్టి జిల్లాస్థాయికి తీసుకువెళ్ళి గ్రామంలో జరిగే అక్రమాలు, అధికార పార్టీ నాయకులు, అధికారులు తనను అనగదొక్కే ధోరణిపై జిల్లా కలెక్టర్ వారికి వివరిస్తామని అన్నారు. ప్రజలకు నష్టం కలిగించే పనులపై తను యుద్ధమే చేస్తానని... దీనిపై శుక్రవారం జరిగే మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీయనున్నట్లు సర్పంచ్ అన్నారు.

## షైన్ పాలీ క్లినిక్ ప్రారంభించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలుజూన్23 ప్రజా పాలనప్రతినిధి మం డల కేంద్రంలో విజయవాడ షైన్ హాస్పిటల్ వారిచే షై న్ పాలీ క్లినిక్ ప్రారంభించడం అత్యంత సంతోషకర మైన విషయమని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కు మారి అన్నారు. గురువారం ఆమె చేతులమీదుగా పాలీ క్లినిక్ ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సేవలు కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం ఈ రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కూడావైద్య సేవలు అందించేందుకు వైద్యులు ముందుకు రావడం హర్షించదగిన విషయమని అన్నారు అంతేకాకుండా తమవంతు సహాయ సహకారాలను షైన్ పాలీ క్లినిక్ కు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కా ట్రగడ్డ వికాస్ డాక్టర్ ఓగిరాల మధు కిరణ్ డాక్టర్ శ్రీలే ఖను పద్మ కుమారి అభినందించారు. అనంతరం షైన్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వికాస్ మాట్లాడుతూ 24 గంటలు తమ పాలి క్లినిక్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రతిరోజు ఒక వైద్య నిపుణుడు ఇక్కడికి వస్తారని, ప్రతి వారం అన్ని విభాగాలకు చెందిన అం దుబాటులో ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అ త్యవసర పరిస్థితుల్లో పేషెంట్లను విజయవాడ తర లించేందుకు ఉచితంగా ఉచితంగా వాహన సౌకర్యం అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని ప్రజల హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. ప్రజలకు అతి తక్కువ ఫీ జుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అంది స్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో ల్యాబ్ సౌ కర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకొస్తామని తెలి పారు. డాక్టర్ మధు కిరణ్ మాట్లాడుతూ ప్రజల ఆరో గ్యమే పరమావధిగా వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పు ల రవికుమార్, ఉప సర్పంచ్ బాడిస పాపారావు, మం డల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, రాష్ట్ర కృష్ణ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, బి సి నా యకులు చేని రాంబాబు, విద్యా కమిటీ చైర్మన్ బత్తు ల వెంకట్ నర్సు, పాస్టర్ పి. యోహాను, పి. జె. తిమో తి, డీజీఎం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జీ తెలుగు 'డాన్స్ ఇండియా డాన్స్' ఆడిషన్స్




తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి : ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందంజలో ఉండే 'జీ నెట్వర్క్' వారి ప్రీమియం రియాలిటీ షో – డాన్స్ ఇండియా డాన్స్ – ఇప్పుడు తెలుగులో త్వరలో రాబోతుంది. ఈ షో ఇప్పటికే పలు భాషలలో నిర్వహింపబడి అద్భుతమైన విజయాన్ని అందుకుని, చిత్రపరిశ్రమకు మంచి టాలెంట్ ను అందించిన విషయం తెలిసిందే. ఐతే, ఈ అవకాశాన్ని తెలుగు ప్రేక్షకులకు కూడా కల్పించేందుకు, 'జీ తెలుగు' తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అద్భుతమైన డాన్సర్స్ ని వెతికిపట్టుకునేందుకు ఆడిషన్స్ నిర్వహించబోతుంది. ఇందులో భాగంగా ఈనెల 26న నగరంలోని ఎం.ఆర్ పల్లి సర్కిల్ ఎంఆర్.పల్లి సర్కిల్ అకాడమిక్ హైట్స్ స్కూల్ (ప్లాట్ నెం. 153)లో ఆడిషన్స్ నిర్వహింపబడనున్నాయి. డాన్స్ మీద ఆసక్తివున్న 6 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారెవరైనా ఈ ఆడిషన్స్ లో పాల్గొనవచ్చు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఈనెల 26న విశాఖపట్నంలో జరిగే ఆడిషన్స్ లో కూడా పాల్గొనవచ్చు.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం ...



కావలి జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి :విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాల లో కావలి పట్టణానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల కరెస్పాండెట్ నగళ్ల శ్రీనివాస కిరణ్ అధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిచి స్వీట్స్ తినిపించారు. ఈ పలితాలలో యమ్ ఇ సి విభాగంలో రాగి స్నేహలతా రెడ్డి 9'8/ 10 బి జడ్ సి విభాగంలో వాయిల తనూజ 9' 67/10 యం యస్ సి యస్ యస్ కె హనిఫా 9' 67/10 టౌన్ ఫస్ట్ సాధించగా మోరం వినీతా 9.58 దార మంజులత 9.55దేవర పల్లి లిఖిత 9.52 గుజ్జుల భువనేశ్వరి 9.50సాధించగా 9.00 /10 పాయింట్లు 18 మంది సబ్జెక్టుల వారీగా 100 కి 100 సాధించిన వారు56 ఉండడం విశేషం. కరస్పాడెంట్ కిరణ్ మాట్లాడుతూ నూతన యాజమాన్యం అధ్వర్యంలో సెకెండ్ సెమిస్టర్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించగా అదే విజయ పరంపర కొనసాగడం శుభ పరిణామం అన్నారు. విద్యార్ధుల భవిషత్తు మంచి ఫలితాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆశయం తో ముందుకు సాగుతున్నామని ఈ ఏడాది ఉద్యోగ కల్పన కోసం ప్రత్యేక అనుభవజ్ఞులైన లెక్చరర్ లచే శిక్షణ యువ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల కృషి పట్టుదల, తల్లి తండ్రుల ప్రోత్సాహం అధ్యాపకుల ప్రయత్నం వెరసి యూనివర్శిటీ స్థాయిలో టౌన్ ఫస్ట్ దక్కడం ఆనందించదగిన విషయం అన్నారు. ఇదే స్ఫూర్తి తో రాబోయే రోజుల్లో కూడా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో కళాశాల డైరక్టర్లు ,ప్రిన్సిపాల్ అధ్యాపకులు,విద్యార్ధులను అభినందించిన వారిలో ఉన్నారు.

## పట్ట పగలు దేవాలయంలో ఇత్తడి గంటలు చోరీ.. పరిశీలించిన పోలీసులు



చిలకలూరిపేట: 23-జూన్(ప్రజా పలన ప్రతినిధి):యడ్లపాడు విశ్వబ్రాహ్మణ కాలనీలోని గోవిందమాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో రూ.25వేల విలువైన ఇత్తడి గంటలను దొంగలు ఎత్తుకెళ్లారు. పట్ట పగలు జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తుర్లపాటి భోగలింగాచారి ప్రతిరోజూ మాదిరిగానే గురువారం ఉదయం 6 గంటల సమయంలో దేవాలయం తాళాలు తీసి ప్రాంగణం శుభ్రం చేశాడు. 7:30 గంటల సమయంలో గర్భాలయానికి తాళాలు వేసి దేవాలయం పక్కనే ఉన్న ఇంటికి వెళ్లి స్నానం చేసి 9గంటల సమయంలో తిరిగి దేవాలయానికి వచ్చాడు. గర్భాలయం ఎదురుగా ఎత్తుపీట వేసి ఉండటం గమనించాడు. పక్కన ఉండాల్సిన పీట అక్కడకు ఎలా వచ్చిందనే అనుమానంతో పరిశీలించాడు. మండపం పైన ఇనుప కడ్డీలకు వేలాడదీసి ఉన్న నాలుగు ఇత్తడి గంటలు కనిపించలేదు. దొంగతనం జరిగినట్టు గుర్తించి యడ్లపాడు పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్ ఐ రాంబాబు దేవాలయం వద్దకు చేరుకుని పరిశీలించి విచారిస్తున్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గం పిట్టల వారి పాలెం మండలం పిట్టల వారి పాలెం గ్రామం లో బాపట్ల శాసన సభ్యులు మరియు ఆంధ్ర రాష్ట్ర శాసనసభ గౌరవ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఇంటింటికీ తిరుగుతు సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించే కార్యక్రమం లో బాపట్ల నియోజకవర్గ కేంద్ర వైసీపీ పార్టీ కార్యాలయం పిలుపు మేరకు పార్టీ నాయకులతో పాటు కలిసి పాల్గొన్న పిట్టల వారి పాలెం సర్పంచ్ శ్రీమతి బొలగాని అరుణా సుబ్బారావు, పిట్టల వారి పాలెం ఎంపీపీ బాజి, నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ సభ్యులు తాంధ్ర సాంబశివరావు, కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మండే విజయ్ కుమార్ మరియు వైసీపీ సీనియర్ నాయకులు మందపాటి పరమానంద కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముస్లింల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి-టీడీపీ నేతల ధ్వజం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :ముస్లింల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి సయ్యద్ కరీముల్లా ఆరోపించారు.గురువారం ఖుద్దుస్ నగర్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలతో అందరికీ ఇస్తున్న పథకాలను సైతం మైనారిటీ బడ్జెట్లో లెక్కించి ముస్లిం సమాజాన్ని వంచిస్తుందన్నారు. పేదరికంలో మగ్గుతున్న ముస్లిం యువత కోసం నాడు చంద్రబాబు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఏటా వేలాది మందికి సబ్సిడీ రుణాలు అందించేదని మైనార్టీ యువతకు వెన్నుదన్నుగా నిలిచేవారన్నారు.అనంతరం మైనార్టీ నాయకుడు షేక్ హబీబ్ మాట్లాడుతూ ముస్లింల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి ముస్లింల గొంతు కోస్తున్నారని దుయ్యబట్టారు.టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమానుల్లా మాట్లాడుతూ ముస్లింలు అందరూ ఒక తాటి మీదకి వచ్చి రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డికి వైసిపి నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ముస్లింలకు న్యాయం చేయటం ఒక్క టీడీపీతోనే సాధ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బడే హజరత్, 41వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ సుభాని, షేక్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.130 కోట్లతో ఏటిమొగ - ఎదురుమొండి వంతెన నిర్మాణం:ఎంపీ బాలశౌరి




మచిలీపట్నం టౌన్ : జూన్ 23, ప్రజాపాలన :రూ.130 కోట్ల కేంద్రప్రభుత్వ, నాబార్డు నిధులతో నాగాయలంక లోని ఏటిమొగ - ఎదురుమొండివంతెను నిర్మిస్తున్నట్లు బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. గురువారం ఉదయం ఆయన అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబుతో కలసి పెదకమ్మవారి పాలెం, ఏటిమొగ గ్రామాల్లో రూ. 25 లక్షలతో రెండు సహకార బ్యాంకుల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న తీరప్రాంత ప్రజల ఆశాదీపం ఏటి మొగ-ఎదురువెుండి వంతెన నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. రెండేళ్లల్లో వంతెన పూర్తిచేసి ఈ తీరప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారం, కృషి ఎంతో ఉందన్నారు. వంతెన నిర్మాణానికి రూ.130 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ వంతెన నిర్మాణం ద్వారా తుఫాన్లు, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు 10 వేల మందికి పైగా జనాభా ఉన్న ఈ తీరప్రాంత ప్రజానీకానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని ప్రజలు బ్యాంకు నుంచి రుణాలు పొందడం గాని,సేవింగ్స్కు గాని ఏవిధమైన బ్యాంకులు అందుబాటులో లేవని, ఆ లోటును పూడ్చడానికి ఈ ప్రాంతంలోరూ.25 లక్షల నిధలతో రెండు బ్యాంకుల నిర్మాణానికి నేడు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనిర్మాణాలను పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ బ్యాంకుల ద్వారా సామాన్య ప్రజలు, వ్యవసాయ, మత్స్యకార రైతులు తమకు అవసరమైన రుణాలను పొందడానికిఅవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్బాబు, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు బోగాది వెంకట శేషగిరిరావు, జడ్పీటీసీలు మోకా బుచ్చిబాబు, సిహెచ్ లక్ష్మీనారాయణ, స్టేట్అవుట్ సోర్సింగ్ డైరెక్టర్ మద్దె వెంకటనారాయణ, కేడీసీసీ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, వైయస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది ఆగష్టు 7 వ తేదీ లోపున భూ సర్వే పూర్తి చేస్తాం: కలెక్టర్ పి. రంజిత్ బాషా




మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 23, ప్రజాపాలన :ఈ ఏడాది ఆగష్టు 7 వ తేదీ లోపున భూ సర్వే సంబంధించి అన్ని రకాల ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యంను విజయవంతంగా పూర్తి చేస్తామని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా రాష్ట్ర కో పరేటివ్ రిజిస్ట్రేషన్ ఆపరేటివ్ సొసైటీ, డైయిరి డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహ్మద్ బాబుకు తెలిపారు. గురువారం సాయంతరం అమరావతి ఇతర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఏపీ కోపరేటివ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కమిషనర్, మరియు ఏ.పి డైరీ డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎంబి అహ్మద్ బాబు వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న శాశ్వత హక్కు సురక్ష రీ సర్వే పురోగతి పై సమీక్షించారు. ఈ దూర దృశ్య సమావేశంలో స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జిల్లా జాయింట్ మహేష్ కుమార్ రావిరాల సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం, సహాయ సంచాలకులు పాల్గొన్నారు. భూరికార్డుల స్వచ్ఛీకరణ, భూ రక్ష, శాశ్వత భూ హక్కు, రీ సర్వే, డ్రోన్ లతో సర్వే నిర్వహణ తదితర అంశాలపై ఏపీ కోపరేటివ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కమిషనర్, ఏ.పి డైరీ డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎం డి అహ్మద్ బాబు కలెక్టర్లతో చర్చించి, రీసర్వే ప్రక్రియను ఉత్తమ రీతిలో వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అహ్మద్ బాబు మాట్లాడుతూ, భూ క్రయ విక్రయాలు జరిగినప్పుడే రికార్డులు కూడా అప్డేట్ చేయాలని సూచించారు. గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్కు సంబంధించిన ప్రక్రియలు చేపట్టాలని స్పష్టం చేశారు. సర్వే డేటా భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ట్యాంపరింగ్ కు చెక్ పెడుతూ డూప్లికేషన్ కు తావు లేకుండా రిజిస్ట్రేషన్లు ప్రక్రియ నిర్వహిస్తూ వివాద రహిత భూములను భావితరాలకు అందించేందుకు సర్వే ప్రక్రియ ఎంతగానో దోహద పడుతుందన్నారు. సర్వే పూర్తి అయిన పిదప స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలు సచివాలయంలో అందుబాటులోకి వస్తాయన్నారు. స్థిరాస్తుల సర్వే యజమానులకు ధ్రువీకరణ పత్రాలు ప్రతి ఒక్కరికి ఐడెంటిఫికేషన్ నెంబర్ తో హక్కు పత్రాలు జారీ చేస్తారన్నారు భూరికార్డుల ప్రక్షాళన పనులు శరవేగంగా చేపట్టి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలన్నారు. వివాదాలు లేని ఎవరు సవాల్ చేయలేని ఆస్తి హక్కును రాష్ట్రప్రభుత్వం కల్పిస్తోందన్నారు ఇందుకోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సర్వే ఆఫ్ ఇండియా వారి సహకారంతో వినియోగించి అడుగడుగున యజమానులను భాగస్వామ్యం చేస్తూ పారదర్శకంగా చేపట్టాలన్నారు. గ్రామాల వారిగా స్వచ్ఛ కరించిన రికార్డులను రిజిస్ట్రేషన్ ల కొరకు సబ్ రిజిస్టార్ లు, రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయానికి అందించాలన్నారు తదుపరి రిజిస్ట్రేషన్ సేవలు గ్రామ సచివాలయం అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ ఫ్లయింగ్ ఓవర్లు,జిపిఎస్ సర్ ప్రక్రియలపై ఆయన సమీక్షించారు భూముల క్రయ విక్రయాలు జరిగినప్పుడు పట్టాదారు పుస్తకానికి సంబంధించి అమ్మిన వ్యక్తి రికార్డుల్లోనూ, కొనుగోలు చేసిన వ్యక్తి రికార్డుల్లోనూ అప్డేట్ కావాలన్నారు. అప్పుడే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయినట్టుగా భావించాలని, దీనిపై ప్రత్యేక టీంను పెట్టి.. తగిన విధానాన్ని రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ వెంకటేస్వర్లు, జిల్లా పరిషత్ సిఇఓ సూర్యప్రకాష్, డ్వామా పి డి , మచిలీపట్నం ఎంపిడిఓ సూర్యనారాయణ, మచిలీపట్నం తహశీల్దార్ సునీల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సంస్థకు సీనరేజ్ వసూళ్లు

గుంటూరు, జూన్ 23, :ఏపీ సర్కార్ కు వేల కోట్లలో లీజులు ఇస్తున్న శాఖకు నామమాత్రపు సీనరేజ్ వసూలు చేయడం మాత్రం బరువైపోతోందట. అందుకే ఈ బాధ్యతలను ప్రయివేటుకు అప్పగిస్తారట! వసూళ్లు చేసిపెట్టే సంస్థలకు కమిషన్ రూపంలో ఆదాయాన్ని సమకూర్చాలని సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు గనుల శాఖ తెరపైకి తీసుకువచ్చింది. ఇక ఖనిజాలను తీసుకువెళ్లే వాహనాలు బరువు చెక్చేసుకునే వేయింగ్ మిషన్లను కూడా ప్రయివేటుకు కట్టబెట్టాలని దాదాపుగా నిర్ణయించింది.కొద్ది రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 6388 గనులను లీజుకు ఇచ్చారు. ఇప్పటివరకు వీటిపై అధికారం మైనింగ్ శాఖకే ఉంది. అయితే ఖనిజ రవాణా, సీనరేజ్లను వసూలు చేయడం శాఖలోని సిబ్బందికి కష్టంగా మారుతున్నట్లు ఆ శాఖ చెబుతోంది. సరైన దృష్టి సారించకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నట్లు చెబుతున్నారు. అందుకే జిల్లాను ఒక యూనిట్గా గుర్తించి అక్కడ సీనరేజ్ వసూళ్ల బాధ్యతలను ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. దీనికి థర్డ్ పార్టీ అని ఒక ముద్దు పేరు కూడా పెట్టనున్నారు. ఇలా ప్రయివేటుకు వసూళ్ల బాధ్యత అప్పగించడం వల్ల 35 నుంచి 40 శాతం అదనపు ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సీనరేజ్ ద్వారా గత మూడేళ్లలో సగటున రూ.1,261 కోట్లు ఆదాయం వస్తుండగా, ప్రయివేటుకు అప్పగించడం ద్వారా రూ.1,765 కోట్లు వస్తుందని అధికారులు అరచనా వేస్తున్నారు. అయితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.1643 కోట్లు వసూలైన విషయం గమనిస్తే ఇది ప్రయివేటుకి ఇచ్చిన తరువాత వచ్చే అంచనా ఆదాయంకన్నా 122 కోట్లు మాత్రమే తక్కువ.గనుల తవ్వకాల అనంతరం ఖనిజాన్ని రవాణా చేసే సమయంలో భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు చాలాకాలంగా ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. దీనిని గుర్తించడంలో, అరికట్టడంలో ఆ శాఖ సిబ్బంది విఫలమవుతున్నారు. అయితే ఇది నిర్లక్ష్యం కాదని, ఒత్తిడి వల్లనే అని చెబుతున్న అధికారులు తరలింపు సమయంలో వాటి బరువును తూచేందుకు గనులకు సమీపంలోనే వేబ్రిడ్జిలను ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తోంది. అయితే ఇవి కూడా ప్రయివేటు రంగం ద్వారానే ఏర్పాటుచేయాలని భావిస్తుండడం విశేషం. వేబ్రిడ్జిల వద్ద, క్వారీల వద్ద సిసి కెమేరాలను కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తున్నారుగ్రానైట్ వంటి ఖనిజాలపై సీనరేజ్ను వసూలు చేసే సమయంలో వాటి ఘనపుటడుగులు, విస్తీర్ణం ఆధారంగా లెక్కించేవారు. అయితే తాజాగా ఖనిజం బరువు ఆధారంగా సీనరేజ్ను లెక్కించాలన్న కొత్త ప్రతిపాదన కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. ఖనిజ విస్తీర్ణం కన్నా బరువును ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల సీనరేజ్ లెక్కలు పక్కాగా ఉంటాయని అధికారులు అంటున్నారు. ఈ విధానంతో 25 శాతం ఆదాయం అదనంగా పెరుగుతుందని వారు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఖనిజాల అక్రమ రవాణాకు చెక్ పెట్టవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆదాయం పెరిగినా ప్రయివేటుకు బాధ్యతలు అప్పగించడం వల్ల ప్రభుత్వం కొంత కమిషన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. రవాణా చేసే వారి నుంచి ప్రయివేటు సంస్థలు కమిషన్ తీసుకుంటే అది వినియోగదారులపై ఆర్థికంగా ప్రభావం పడుతుందని అంటున్నారు.

## జనసేన ఓపెన్ ఆప్షన్స్



విజయవాడ, జూన్ 23, :జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన వైఖరితో ఉన్నారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగానే ఎన్నికల బరిలోకి దిగాలనుకుంటున్నారు. ఇది వందశాతం వాస్తవం. ఈసారి పొత్తులు ఉన్నప్పటికీ తగ్గకూడదన్నది కింది స్థాయి క్యాడర్ నుంచే కాకుండా పార్టీలో నేతల నుంచి డిమాండ్. అభిమానులతో పాటు కాపు సామాజికవర్గం ఈసారి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటుంది. ప్రతిసారి వేరే వారి కోసం త్యాగాలు చేయాల్సిన అవసరం లేదని పార్టీ క్యాడర్ ఏకాభిప్రాయంగా చెప్పుకోవాలి. పర్చూరు సభలో ఆయన స్పష్టం చేశారు.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు ఆప్షన్లు ముందుంచారు. టీడీపీతో పొత్తు పెట్టుకోవడానికి తాను సిద్ధమని ఒక రకంగా ఓపెన్ అయ్యారు. ఈసారి వేరే వాళు తగ్గాలని కూడా చెప్పారు. పవన్ కల్యాణ్ తొలుత పొత్తుల గురించి ప్రస్తావన తేవడంతో టీడీపీ అప్రమత్తమయింది. చంద్రబాబు ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసేంత నేత కాదు. ఆయన తనకున్న అనుభవం, పరిపాలన దక్షత వంటివి పదే పదే తమ పార్టీ నేతలతో చెప్పిస్తుండటం ఇందుకు సంకేతాలని చెప్పాలి. అయితే పర్చూరు నుంచి పవన్ కల్యాణ? టీడీపీకి హెచ్చరిక జారీ చేశారు. తాను పొత్తుకు సిద్దంగా లేనని, ఒంటరిగా పోటీ చేస్తానని, తనను ఆదరించి, ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఒకరకంగా టీడీపీకి ఇది తాను పొత్తుకు సిద్ధంగా లేనన్న వార్నింగ్ గానే చెప్పుకోవాల్సి ఉంటుంది. కానీ పవన్ కల్యాణ్ కూడా ఈసారి పట్టుదలతో ఉన్నారు. తాము ఈసారి లొంగిపోతే తమ ఓటు బ్యాంకుకు పూర్తిగా నష్టపోతామని భావిస్తున్నారు. చంద్రబాబును మరోసారి సీఎం చేయడానికి పవన్ కు ఎందుకు ఓటు వేయాలన్న భావన క్యాడర్ లోనూ, ప్రధాన సామాజికవర్గంలోనూ కలిగితే తనకు దీర్ఘకాలంగా నష్టం తప్పదు. ఈసారి ఓటమి పాలయినా తనకు ప్రత్యేకంగా జరిగే నష్టమేమీ లేదు. తనకు వయసు ఉంది. భవిష్యత్ లో ఓటు బ్యాంకు పెంచుకునే వీలుంది. అందుకే పవన్ ఈసారి తగ్గకూడదనే నిర్ణయించుకున్నారని తెలిసింది. దీంతో జనసేన పోటీ చేస్తే బీజేపీతో కలసి పోటీ చేస్తుంది. లేకుంటే ఒంటరిగానైనా బరిలోకి దిగాలని భావిస్తున్నారు. ఒంటరిగా పోటీ చేయడమే మేలన్న అభిప్రాయమూ వ్యక్తమవుతుంది. బీజేపీతో పెద్దగా టచ్ లో లేనట్లే కన్పిస్తుంది. ఆత్మకూరు ఉప ఎన్నికల్లోనూ జనసేన జెండా బీజేపీ అభ్యర్థి ప్రచారంలో కనపడడటం లేదు. పవన్ కూడా అక్కడకు ప్రచారానికి వస్తారన్న నమ్మకం లేదు. జనసేన క్యాడర్ కు పూర్తి స్థాయిలో సిగ్నల్స్ వెళ్లడంతోనే జెండాలు పక్కన పెట్టేశారంటున్నారు. దీంతో పవన్ ఈసారి ఒంటరిగా పోటీ చే?సే అవకాశాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. టీడీపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ ను అంగీకరిస్తేనే పొత్తు కుదురుతుంది. ఇది పార్టీ ఇన్నర్ వర్గాల టాక్. ఇప్పుడు బంతి టీడీపీ కోర్టులో ఉంది. టీడీపీ సీఎం అభ్యర్థిగా అంగీకరిస్తేనే పవన్ పొత్తుకు సిద్దమవుతారు. ఇది ఫిక్స్.

## సేమ్ 2 సేమ్

### బుక్ మై షో కాపీయేనా

విజయవాడ, జూన్ 23,,:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టిక్కెట్లను ఆన్లైన్లో అమ్మేందుకు యువర్ స్క్రీన్స్ పేరుతో పోర్టల్ లాంఛ్ చేస్తున్నట్లుగా ప్రకటించింది. ఇందులో సినిమా టిక్కెట్లు తక్కువ ధరకే లభిస్తాయని ఏపీఎస్ఎఫ్డీసీ ఎండీ విజయ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సినిమా టిక్కెట్ల ధరలను ప్రభుత్వమే నిర్దేశిస్తుందని.. అదే సమయంలో ఇతర టిక్కెట్ పోర్టళ్లలో తీసుకునే సర్వీస్ చార్జీని తాము వసు?లు చేయబోమని చెబుతున్నారు. అంటే.. బుక్ మై షో లాంటి యాప్స్ లో కూడా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. వాటితో పాటు ప్రభుత్వ టిక్కెటింగ్ యాప్ను అందుబాటులోకి తెస్తారన్న మాట. ఒక్క ప్రభుత్వమే ఆన్ లైన్ టిక్కెట్లు అమ్మడం చట్ట విరుద్ధమయ్యే ?వకాశం ఉండటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. ఇతర పోర్టల్ లలో టికెట్ బుకింగ్ చేసుకుంటే టికెట్ పై అదనంగా రూ.20 నుండి రూ.25 వరకు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని.. యువర్ స్క్రీన్స్ యాప్లో కేవలం కేవలం 1.95 శాతం మాత్రమే వసూలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. అంటే సున్నా శాతమని విజయ్ కుమార్ రెడ్డి తన ప్రకటనలో చెప్పారు కానీ? దాదాపుగా రెండు శాతం స్పష్టంగా కనబడుతూంటే.. సున్నా శాతం ఎట్లా అవుతుందో వైసీపీ లెక్కల మాస్టార్లకే తెలియాలి. ఆ లెక్కన ఒక్కో టికెట్ పై ప్రేక్షకుడికి సుమారు రూ.25 భారం తగ్గుతుందని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం ఉన్న ఆన్ లైన్ పోర్టల్ లతో థియేటర్లకు ఒప్పందాలు ఉన్నాయి. ఈ ఒప్పందాలు కొనసాగుతాయి. అయితే ప్రభుత్వ ఎగ్జిస్టింగ్ జీవో ప్రకారం కేవలం 50 శాతం సీట్లు మాత్రమే ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తు చేసింది. అదే యువర్ స్క్రీన్స్లో అయితే వంద శాతం బుక్ చేసుకోవచ్చు. థియేటర్ల వారికి తమ డబ్బు తమకు సక్రమంగా రాదనే అపోహలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం ఉన్న ఆన్ లైన్ పోర్టల్ లతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన యువర్ స్క్రీన్స్ ద్వారా కూడా ప్రేక్షకులు టికెట్ బుక్ చేసుకునే అవకాశం థియేటర్లు కల్పించాలని అవసరమైన హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ లను కూడా ప్రభుత్వమే అందిస్తుంగని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొత్తంగా ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం చూస్తే? బుక్ మై షో తరహాలో ప్రభుత్వం యాప్ రిలీజ్ చేస్తోంది. తాను రెండు శాతం కమిషన్ తీసుకుంటోంది. అయితే ఇచాలా వరకూ ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి పొంతన ఉండదు. అందుకే.. ప్రభుత్వం .. గుత్తాధిపత్యం కోసం ఏదో ఓ ప్రయత్నం చేస్తుందని.. ఎంవోయూలు చేసుకోవడం లేదన్న కారణంగాఈ ప్రకటన ఇచ్చిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## కృష్ణా, గుంటూరుపై ప్రత్యేక శ్రద్ధ

విజయవాడ, జూన్ 23,:టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరింత దూకుడు పెంచారు. వరుసగా జిల్లాల పర్యటనకు ప్లాన్ చేస్తున్నారు. తాజాగా, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో చంద్రబాబు పర్యటనకు టీడీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఈనెల 29న గుడివాడలో పర్యటించనున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. అక్కడ నిర్వహించే మినీ మహానాడులో టీడీపీ అధినేత పాల్గొంటారని పార్టీ నేతలు చెబుతున్నారు. చంద్రబాబు బహిరంగ సభకు స్థలాలను కూడా మాజీమంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. గుడ్లవల్లేరు, గుడివాడ మండలాల్లో నాలుగు ప్రాంతాలను రవీంద్ర పరిశీలించారు. లక్షలాది మందితో గుడివాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. చంద్రబాబు బహిరంగ సభలో స్వచ్ఛందంగా పాల్గొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీమంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.30న మచిలీపట్నంలోని ఓ కళ్యాణ మండపంలో కృష్ణా జిల్లా టీడీపీ నాయకులతో చంద్రబాబు సమావేశం అవుతారని తెలుస్తోంది. అటు గుంటూరు జిల్లాలోనూ పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నారు తెలుగుదేశం నేతలు. జూలై 1న ప్రత్తిపాడులో, పొన్నూరులో చంద్రబాబు పర్యటన ఉంటుందని తెలుస్తోంది. ప్రజల భవిష్యత్కు భరోసా కల్పించేలా చంద్రబాబు జిల్లాల పర్యటన ఉంటుందని టీడీపీ వర్గాలు వెల్లడించాయి. ఏడాది పాటు 100కు పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తానని గతంలోనే ప్రకటించారు చంద్రబాబు.ఈ నేపథ్యంలోనే కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. వీటి తర్వాత ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలు లేదా, రాయలసీమ జిల్లాల్లో చంద్రబాబు పర్యటన ఉండనున్నట్టు సమాచారం. జిల్లాల పర్యటనలు, పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ వ్యవహారాలు సమాంతరంగా సాగేలా చంద్రబాబు షెడ్యూల్ను రూపొందించారు టీడీపీ నేతలు.గుడివాడ గడ్డ నుంచే చాలెంజ్తెలుగుదేశం పార్టీ గుడివాడ నడి బొడ్డున మహానాడు నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మహానాడును నెలాఖరులో గుడివాడలో ఖరారు చేశారు.

# అప్పటి నుంచి ఇప్పటివరకూ అదే టెన్షన్!



యంగ్ హీరోగా తనని తాను నిరూపించుకోవడానికి కిరణ్ అబ్బవరం నిరంతరం తాపత్రయపడుతుంటాడు. జయాపజయాల సంగతి అలా ఉంచితే తవంతు ప్రయత్నంలో ఎలాంటి లోపం లేకుండా చూసుకుంటాడు. అలాంటి కిరణ్ తాజా చిత్రంగా 'సమ్మతమే' రూపొందింది. ప్రవీణ నిర్మించిన ఈ సినిమాకి గోపీనాథ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. ఈ నెల 24వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి జరిగింది. ఈ వేదికపై కిరణ్ అబ్బవరం మాట్లాడాడు."మొదటి నుంచి నేను గమనిస్తున్నాను. సినిమా తీయడం ఒక ఎత్తు .. దానిని రిలీజ్ చేయడం ఒక ఎత్తు. రిలీజ్ చేస్తే థియేటర్లకి జనాలు వస్తారా లేదా టెన్షన్. సినిమా బాగుందనే టాక్ వచ్చేది .. జనాలు మాత్రం థియేటర్స్ కి వచ్చేవారు కాదు.జనాలను థియేటర్స్ కి రప్పించడం ఎలా అనేది నాకు అర్థమయ్యేది కాదు. ఇప్పుడు కూడా అదే టెన్షన్ .. ఇంతవరకూ ఈ సినిమా చూసిన వాళ్లంతా మంచి సినిమా తీశారనే అంటున్నారు. కానీ జనాలు థియేటర్లకు వస్తారా అనేదే డౌటు. అందరికీ నేను రిక్వెస్ట్ చేసేది ఒక్కటే .. థియేటర్ సిస్టాన్ని మనమంతా కాపాడుకుందాం.ఒకప్పుడు గోడపై పోస్టర్ చూసి సినిమాకి వెళ్లేవారు .. ఇప్పుడు హీరో వెళ్లి తలుపు తట్టి మరీ తన సినిమా చూడామని అడిగే పరిస్థితి వచ్చింది. ఫస్టు నుంచి కూడా నేను ఒకటే మాట చెబుతున్నాను.నా సినిమా కంటెంట్ బాగుంటేనే సినిమాకి రండి .. లేకపోతే రావొద్దు. అలా చేయడం వలన కంటెంట్ విషయంలో నేను మరింత జాగ్రత్తగా ఉంటాను. కొంచెం వెయిట్ చేస్తే ఓటీటీలో వచ్చేస్తుంది కదా అని చూడొద్దు. ఒక సినిమా ఎంతోమంది జీవితాలతో ముడిపడి ఉంటుందనే విషయాన్ని మరిచిపోవద్దు. అల్లు అరవింద్ గారు .. బన్నీ వాసుగారు ఇద్దరూ కూడా నెక్స్ట్ వీక్ 'పక్కా కమర్షియల్' సినిమా పెట్టుకుని నా సినిమా ఫంక్షన్ కి వచ్చారు. అందుకు వాళ్లకి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాళ్లతో కాసేపు మాట్లాడితే చాలు మనపై మనకి ఒక నమ్మకం వస్తుంది. వాళ్లు అందించిన సహాయ సహకారాలను ఎప్పటికీ మరిచిపోలేను. ఈ సినిమా చాలా సరదాగా సాగిపోతూ ఉంటుంది. ఇది ఫ్యామిలీతో కలిసి చూసే సినిమా. థియేటర్ కి వెళ్లి ఈ సినిమా చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు"అని చెప్పుకొచ్చాడు.

## చార్మినార్ ను సందర్శించిన "7 డేస్ 6 నైట్స్" టీమ్!




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు 7 డేస్ 6 నైట్స్ అనే యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. సుమంత్ అశ్విన్, మెహర్ చాహల్, రోహన్ మరియు కృతిక శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది, దీనికి దర్శకత్వం %మీా% రాజు నిర్వహించారు. విడుదలకు ముందు, ప్రధాన పాత్రధారులు చార్మినార్‌ని సందర్శించి తమ సినిమాను ప్రమోట్ చేసుకున్నారు. ప్రముఖ పర్యాటక ప్రదేశానికి ఎంఎస్ రాజుకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 7 డేస్ 6 నైట్స్ టీమ్ ఈ ప్రదేశం చుట్టూ తిరిగారు. తమ సినిమాని థియేటర్లలోకి వచ్చి చూడాలని, సినీ ప్రేమికులనూ అభ్యర్థించారు. సుమంత్ అశ్విన్, రజనీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సమర్థ్ గొల్లపూడి సౌండ్‌ట్రాక్ అందించారు.

# 'లైగర్'ను నాతో చేయమంటే మా నాన్న కాదంటాడా?



ఆకాశ్ పూరి హీరోగా జీవన్ రెడ్డి దర్శకత్వంలో 'చోర్ బజార్' సినిమా రూపొందింది. వీ ఎస్ రాజు ఈ సినిమాను నిర్మించారు. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకి సంగీతాన్ని సమకూర్చాడు. ఈ సినిమాతో కథానాయికగా గెహనా సిప్పీ తెలుగు తెరకి పరిచయమవుతోంది. ఈ నెల 24వ తేదీన ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ వేదికపై ఆకాశ్ పూరి మాట్లాడుతూ.. "ఒక రోజున జీవన్ గారు నాకు కాల్ చేసి ఈ సినిమా కోసం నన్ను అనుకుంటున్నట్టుగా చెప్పారు. కథ వినగానే నాకు నచ్చేసింది.. వెంటనే ఓకే చెప్పేశాను. అలా పట్టాలపైకి వెళ్లిన సినిమా ఈ రోజున ఇక్కడి వరకూ వచ్చింది. గెహనాలో మంచి ఫైర్ ఉంది.. ఆ ఫైర్ ఆమెను తప్పకుండా స్టార్ ను చేస్తుంది. ఇక 'అర్చన' గారితో కలిసి పనిచేయడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నాను. బండ్ల గణేశ్ గారు వస్తారనీ గానీ.. అలా మాట్లాడతారని గాని నేను ఊహించలేదు. అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. బహుశా ఆయన మాటలు ఈ పాటికి ట్రెండు అవుతుంటాయి. ఆయనకి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ రోజున మా నాన్న ఇక్కడికి రాలేకపోయినా మా బాబాయి వచ్చారు. సాధారణంగా స్టార్ కొడుకు హీరో అయితే అతనిపై అంత సీరియస్ నెస్ ఉండదు. వాళ్ల నాన్నకి అన్నీ ఉన్నాయి.. కొడుక్కి డబ్బు విలువ.. కష్టం విలువ ఏం తెలుస్తాయని లైట్ తీసుకుంటారు. ఎంతటి స్టార్ కొడుకైనా తనలో టాలెంట్ ఉంటేనే సక్సెస్ అవుతాడు. మా నాన్న నాకు అన్నీ ఇచ్చాడు.. కోటలాంటి ఇల్లు.. కార్లు. అవన్నీ మా నాన్నవి.. నావి కావు. పూరి మా ఫాదర్ అనే క్రెడిట్ కార్డును నేను పక్కన పడితే నేను ఒక జీరో అనే విషయం నాకు చాలా రోజుల క్రితమే అర్థమైంది. అప్పుడే నేను ఏం చేయాలా అని ఆలోచన చేశాను.నాకు తెలిసింది సినిమానే.. అందులోనే కష్టపడాలి అనుకున్నాను. మా అమ్మానాన్నలను బాగా చూసుకోవాలి. నా చెల్లి బాధ్యత నాపై ఉంది. రేపు భవిష్యత్తులో నన్ను నమ్మి నా చేయి పట్టుకుని ఒక అమ్మాయి వస్తుంది.. ఆ అమ్మాయిని బాగా చూసుకోవాలి.మా నాన్న మేడలు.. కార్లు చూసి నేను హీరోను అవ్వాలని అనుకోలేదు. మా నాన్న చేతక్ స్కూటర్ పై తిరుగుతున్నప్పుడే నేను హీరోను కావాలని ఫిక్స్ అయ్యాను. కష్టాలు చూస్తూ పెరిగిన నాకు మీ సపోర్ట్ కావాలి. 'లైగర్' సినిమాను నాతో చేయమని అడిగితే మా నాన్న చేసేవాడే.. కానీ నాకు అది వద్దు. నేను మా నాన్న స్టేజ్ కి నేను వెళ్లాకే ఇద్దరం కలిసి సినిమా చేస్తాము. నాకు కావలసింది మా నాన్న సపోర్ట్ కాదు.. మీ సపోర్ట్'' అంటూ చెప్పుకొచ్చాడు.

# మాస్ట్రో ట్రెండ్ మళ్లీ మొదలైనట్టేనా?

70వ దశకం నుంచి ఇళయరాజా పాటలేని సినిమా లేదంటే అతి అతిశయోక్తి కాదు. తమిళ తెలుగు చిత్రాలతో దక్షిణాదిలో తనదైన సంగీతంతో ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రతీ పాట ఓ మధురమే అనే స్థాయిలో ఆయన బాణీలు సమకూర్చారు. ఇప్పటికీ ఇళయరాజా సంగీతం అందించిన పాటలు ఎవర్ గ్రీన్ సాంగ్స్ గా నిలిచి సంగీత దర్శకుడిగా ఆయనకు మరెవరూ సాటి లేరని సాటి రారాని నిరూపించాయి.ఇక 80వ దశకం నుంచి తమిళ తెలుగు భాషల్లో ఆయన చేసిన ప్రతీ సినిమా మ్యూజికల్ హిట్టే.. ఆయన పాట లేని సినిమా లేదు. అంతగా దక్షిణాది సినిమాని తనదైన సంగీతంతో మాస్ట్రో ఇళయరాజా శాసించారని చెప్పొచ్చు. వెండితెరపై తరాలు మారుతున్నా తన సంగీతానికున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. కెరీర్ తొలి నాళ్లలో ఇళయరాజా సంగీతాన్ని ఎంతగా ఇష్టపడేవారో ఇప్పటికీ అంతే ఇష్టాన్ని ప్రదర్శిస్తూ ఆయన చేత తమ సినిమాలకు బాణీలు కట్టించుకోవాలని ఎదురుచూస్తున్న దర్శకులు చాలా మందే వున్నారు.2010 తరువాత ఇళయారాజా ప్రభావం కొంత వరకు తగ్గినా తిరిగి ఆయనే కావాలని వెంట పడుతున్న దర్శకులు హీరోలు చాలా మందే వున్నారు. తాజాగా మళ్లీ ఆయన వరుసగా క్రేజీ సినిమాలు అంగీకరిస్తుండటంతో అంతా మాస్ట్రో ట్రెండ్ మళ్లీ మొదలైనట్టేనా అని అంటున్నారు. తెలుగులో మోహన్ బాబు నటించిన 'సన్ ఆఫ్ ఇండియా' మూవీకి సంగీతం అందించారు ఇళయరాజా. ఈ మూవీ తరువాత ఆయన యంగ్ హీరో నాగచైతన్య సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.వెంకట్ ప్రభు ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందనున్న ద్వి భాషా చిత్రమిది. ఇందులో నాగచైతన్యకు జోడీగా బేబమ్మ కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఇదే మూవీకి మాస్ట్రో ఇళయరాజాతో కలిసి ఆయన తనయుడు క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ యువన్ శంకర్ రాజా సంగీతం అందించబోతున్నారు. ఇలా ఇద్దరు తండ్రీ కొడుకులు కలిసి సంగీతం అందిస్తున్న సినిమా ఇదే కావడం విశేషం.గోపీచంద్ నటించిన 'ఆక్సిజన్' తరువాత తెలుగులో మంచి సినిమాకు మాత్రమే సంగీతం అందిస్తానని గత కొంత కాలంగా తెలుగు సినిమాలకు యువన్ శంకర్ రాజా దూరంగా వుంటూ వస్తున్నారు. తాజాగా తండ్రి ఇళయరాజాతో కలిసి నాగచైతన్య చిత్రానికి సంగీతం ఓకే చెప్పడం విశేషం. ఈ ప్రాజెక్ట్ కు ముందే శర్వానంద్ హీరోగా యంగ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య తెరకెక్కించనున్న మూవీ స్టోరీ తనని ఇన్స్పైర్ చేసింది కాబట్టే దాదాపు ఆరేళ్ల విరామం తరువాత మళ్లీ తెలుగు సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట యువన్. ఈ మూవీ తరువాతే నాగచైతన్య - వెంకట్ ప్రభుల మూవీని ఓకే చేయడం గమనార్హం.




# కరణ్ తో కాఫీకి రెడీ అయిన సమంత



పాన్ ఇండియా స్టార్ డమ్ తో దేశంలోనే గొప్ప ఫాలోయింగ్ ఉన్న స్టార్ గా వెలిగిపోతోంది సమంత. ఫ్యామిలీమ్యాన్ 2 సిరీస్ లో రాజీ పాత్రతో హిందీ ఆడియెన్ కి కనెక్టయిపోయిన సామ్ ఆ తర్వాత 'పుష్ప' చిత్రంలో ఊ అంటావా.. సాంగ్ తో దేశవ్యాప్తంగా యువతరానికి మరింతగా చేరువైంది. హిందీ చిత్రసీమలో ప్రస్తుతం వరుస అవకాశాల్ని అందుకుంటోంది. తాజా సమాచారం మేరకు.. సమంత కండల హీరో సల్మాన్ భాయ్ సరసన క్రేజీ ఆఫర్ అందుకుందని తెలిసింది. నో ఎంట్రీ సీక్వెల్లో సామ్ ని ఎంపిక చేసారని టాక్ వినిపిస్తోంది. ఇంతలోనే కాఫీ విత్ కరణ్ షోతో అభిమానుల ముందుకు రాబోతోంది.స్టార్ హీరోయిన్ సమంత కొన్ని రోజుల క్రితం పాపులర్ రియాలిటీ షో కోసం కరణ్ జోహార్ తో షూటింగులో పాల్గొంది. అయితే ఈ షోలో సామ్ తో పాటు కాఫీ తాగే స్టార్ హీరో ఎవరో రివీల్ కాలేదు. ఇప్పటి వరకు ఏ నటుడితో సామ్ షోలో పాల్గొంటోంది అనేది తెలియలేదు. తాజా సమాచారం మేరకు...సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ తో కలిసి షో కోసం షూటింగులో పాల్గొందని తెలిసింది. ఈ షోలో చాలా విషయాల్ని సమంత మాట్లాడనుంది. చైతో విడాకుల గురించి సమంత మొదటిసారిగా ఓపెన్ కానుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో కరణ్ షో కోసం నిరీక్షణ పెరిగింది. అభిమానుల్లో ఉత్కంఠ అంతకంతకు పెరుగుతోంది. ఇక ఖిలాడీ అక్షయ్ కుమార్ తో సమంత ఎంట్రీ షోను రంజుగా మారుస్తుందడంలో సందేహం లేదు. జూలై 8 నుండి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'కాఫీ విత్ కరణ్' ప్రసారం కానుంది. పలువురు టాప్ సెలబ్రిటీలను కరణ్ ఎంపిక చేసుకోగా ఇందులో సౌత్ కి చెందిన ప్రముఖ స్టార్లు ఉన్నారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. సమంత గత చిత్రం 'కాతు వాకులా రెండు కాదల్' సంతృప్తికర ఫలితాన్ని అందించింది. నయనతార- విజయ్ సేతుపతి- సమంత ప్రధాన పాత్రల్లో విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ప్రేక్షకులు విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన లభించింది.బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. మరోవైపు సామ్ నటిస్తున్న 'యశోద' చివరి షెడ్యూల్ షూటింగ్ లో ఉంది. ఈ చిత్రం ఆగస్టు 12న విడుదల కానుంది. అలాగే తన 'శాకుంతలం' విడుదల కోసం ఎదురు చూస్తోంది.విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'ఖుషీ' షెడ్యూళ్లు కొనసాగుతున్నాయి. రెండవ షెడ్యూల్ జూన్ 8 నుండి కొనసాగుతోంది. అలాగే అవెంజర్స్ మేకర్స్ రస్సో బ్రదర్స్ నిర్మిస్తున్న 'సిటాడెల్'లోనూ సామ్ నటిస్తోంది. వరుణ్ ధావన్- సమంత ప్రధాన పాత్రల్లో రాజ్ నిడిమోరు -కృష్ణ డికె దర్శకత్వంలో ఈ సిరీస్ తెరకెక్కనుంది. జూలై నుంచి ఈ సిరీస్ సెట్స్ పైకి వెళుతుందని సమాచారం. ఫ్యామిలీమ్యాన్ 2 తర్వాత సామ్ కి రాజ్ అండ్ డీకేతో అద్భుత అవకాశమిది. బాఫ్టా-విజేత దర్శకుడు ఫిలిప్ జాన్ తెరకెక్కించనున్న చిత్రం 'అరేంజ్ మెంట్స్ ఆఫ్ లవ్'తో సమంత హాలీవుడ్ లోకి అడుగుపెట్టనుంది.

# చైతు నెక్స్ట్ లో ఈ యంగ్ హీరోయిన్ ఫిక్స్!

అక్కినేని వారి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అక్కినేని నాగ చైతన్య హీరోగా ఇప్పుడు పలు టాలీవుడ్ సినిమాలతో పాటుగా హిందీలో చేసిన సినిమా కూడా సిద్ధంగా ఉన్నాయి. అయితే చైతు లైనప్ లో రీసెంట్ గా కోలీవుడ్ కి చెందిన ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు కూడా లైన్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కాంబోలో నాగ చైతన్య 22వ సినిమా చేయబోతున్నారు.అయితే ఇప్పుడు మేకర్స్ ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని అందించారు. ఈ చిత్రంలో హీరోయిన్ యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి ని ఎంపిక చేసినట్టుగా ఇప్పుడు అనౌన్స్ చేశారు. దీనితో కాంబో నుంచి మరో సినిమా రాబోతుంది అని చెప్పాలి. ఈ ఏడాదిలోనే ఈ ఇద్దరు హీరో హీరోయిన్ లు నటించిన "బంగార్రాజు" ఎంత పెద్ద హిట్ అయ్యిందో చూసాము. మరి ఈ సినిమాకి ఏం మ్యాజిక్ చేస్తారో చూడాలి.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com